చరమాంకం

(నాటకం)

రచన

తారక రామారావు

ప్రచురణ:

తెలుగు విశ్వవిద్యాలయం

హైదరాబాదు

CHARAMANKAM, a Telugu Play by Taraka Rama Rao

తెలుగు విశ్వవిద్యాలయం,
హైదరాబాదు 500 004

ప్రథమ ముద్రణ 1987
ప్రతులు 1000
వెల 5 రూపాయలు

అక్షరాలంకరణ శిలా వీర్రాజు

ప్రతులకు
తెలుగు విశ్వవిద్యాలయం,
కళాభవన్, సైఫాబాద్
హైదరాబాదు 500 004

ముద్రణ:
శ్రీనివాస ప్రింటర్స్,
నెం. 2 8 520/ఎ,
అంబర్ పేట,
హైదరాబాద్ 500 018

ప్రకాశక విజ్ఞప్తి

ఒక జాతి ఔన్నత్యానికి ఆ జాతి సంస్కృతి ఒక ప్రతీక అట్టి
సాంస్కృతిక వారసత్వం కలిగిన జాతి ప్రపంచచరిత్రలో మహోన్నతంగా
పరిగణింపబడుతుంది ఆ పరిగణన పరిధిలో మన తెలుగుజాతి కూడా ఉంద
రం తెలుగువారంతా గర్వించదగిన అంశం అంటే తెలుగుజాతికి కూడా
అపారమైన చరిత్ర, సంస్కృతి ఉన్నాయి గతకాలం నుంచి సంప్రాప్తించిన
వీటిని ప్రస్తుతకాలంలో పరిపుష్టం చేసి రానున్న తరాలకు పెన్నిధిగా అందిం
చడం అందరి విధి ఆ విధ్యుక్తధర్మ నిర్వహణలో భాగంగా తెలుగు విశ్వ
విద్యాలయం ఆవిర్భవించింది అంతకు పూర్వం సాహితీ సాంస్కృతిక
సేవలకుగాను ప్రభుత్వం ఏర్పాటుచేసిన వేర్వేరు అకాడమీలు ఏకలక్ష్యయుత
మైన తెలుగు విశ్వవిద్యాలయమనే ఏకచ్ఛత్రం కిందకు వచ్చాయి తెలుగువారి
సాహితీ సాంస్కృతిక సర్వతోముఖ వికాసానికి వేదికగా ఏర్పడిన తెలుగు
విశ్వవిద్యాలయం గత అకాడమీల కార్యకలాపాలన్నింటినీ ఇబ్బడిముబ్బడి
చేయాలనే పూనికతో ప్రస్థానం సాగిస్తోంది

ఆ ప్రస్థానంలో ఒక మైలురాయి మా ప్రచురణల శాఖ ఈ శాఖా
ముఖంగా మంచి సాహిత్యాన్ని ప్రజలకు అందించాలన్నదే మా ఆశయం
అందుకే గతంలో ప్రజాదరణపొంది, అలభ్యాలైన కావ్యాలు, గ్రంథాలతో
పాటు అనేక కారణాల వల్ల వెలుగు చూడకుండా ఉన్న ప్రతిభావంతమైన
అపూర్వ అముద్రిత రచనలు, సమకాలీన సాహితీ ప్రక్రియలకు చెందిన
గ్రంథసంచయ ముద్రణను ఈ శాఖ చేపట్టింది

సాహితీ, కళా ప్రక్రియలలో నాటక ప్రక్రియ విశిష్టమైనది, పండిత
పామర జనరంజకమైన నాటక రంగానికి ఈనాడు తగినంత చేయూత లేదనే
చెప్పాలి ఈ దుర్దశను పోగొట్టడానికి యథోచితమైన సేవ చేయాలనే సంక

ల్పంలో భాగంగా సాంఘిక నాటక రచనలపోటీ నిర్వహించాం. నేటి సాంఘిక నాటక రంగానికి మరిన్ని కొత్త నాటకాలను అందించాలన్నదే ఈ పోటీ ఉద్దేశం. పోటీకి వచ్చిన రచనలలో ఉత్తమమైన మూడు నాటకాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రు 5,000/-, రు 3,000/-, రు 2,000/- నగదు ఇస్తున్నాం. అట్లా గెలుపొందిన నాటకాలను ప్రచురిస్తున్నాం.

అట్లా గత ఏడాది, అంటే 1986లో నిర్వహించిన పోటీలో తృతీయ బహుమతి పొందిన రచన ఈ 'చరమాంకం' నాటకం రచయిత శ్రీ ఎస్ తారకరామారావు గారిని అభినందిస్తూ, ఈ నాటకం ప్రజాభిమానాన్ని చూరగొనగలదని భావిస్తున్నాం.

హైదరాబాదు,
తేదీ : 20-11-1987

ప్రకాశకులు,
తెలుగు విశ్వవిద్యాలయం

అంకితం

ఈ నాటకం,

అపర బ్రహ్మమూర్తి

ఆర్షధర్మశ్రీ

శ్రీ యం. వి. సుబ్బారావు గారికి

భక్తితో అంకితం

—ధారక్త రామారావు

కృతజ్ఞతలు

'చలి మాంతం,'

నాటక రచనకు బహుమతిగా రూ. రెండువేలు/- ఇచ్చిన తెలుగు విశ్వవిద్యాలయం అధికారులకు,

నాటకాన్ని జనరంజకంగా తయారు చేసిన దర్శకులు శ్రీమూర్తి, KSN గారికి, శ్రీకళానికేతన్ కళాకారులకూ,

నాటకానికి ఆముఖం వ్రాసిన శ్రీ వాసిరెడ్డి నారాయణ రావు గారికీ,

—తారక రామారావు

శ్రీ కళానికేతన్, హైదరాబాదు వారు 6-4-1987న ఇందిరా
ప్రియదర్శినిలోను, 16-8-1987న రవీంద్రభారతిలోను ప్రదర్శించిన
'చరమాంకం' లోని కళాకారులు

పాత్రలు	పాత్రధారులు :
పి కె స్వామి	సర్వశ్రీ యస్ వి ఆర్ యల్ తిరుమలాచార్యులు
చైతన్య	పి జయరాం
బ్రహ్మానందం	ఆర్ శివకుమార్
సిద్ధాంతి	పి నారాయణరావు
వెంకటయ్య	ఎన్ తారకరామారావు
హరిశ్చంద్రుడు	కె సూర్యనారాయణమూర్తి
బంగారురాజు	ప్రసాద్ దామర్తి
హరేరాం	యస్ మురళీధర్
వ్యాసమూర్తి	గొన్నాబత్తుల రామారావు
ఉషాదేవి	శ్రీమతి రత్నాసాగర్/శ్రీమతి శకుంతల

ఆహార్యం : శ్రీ కె హనుమంతరావు
రంగస్థల నిర్వహణ శ్రీ యం సత్యనారాయణ
రంగాలంకరణ శ్రీ శివ, జయ, మురళి
నేపథ్యసంగీతం : శ్రీకర, బ్రహ్మానందం

దర్శకత్వం :
శ్రీ మూర్తి KSN

తెరముందుగా..

—శ్రీ వాసిరెడ్డి నారాయణరావు

సాహిత్య ప్రక్రియలన్నింటిలో నాటక రచన ప్రయోజనాత్మక మయినది. అందులో చెయ్యితిరిగిన రచయిత తారకరామారావు. వీరి నాటకాలు 'ఆత్మసాక్షి', 'మహాప్రస్థానం', 'కురుక్షేత్రం', 'నారిచరామి', 'శరణం గచ్ఛామి' ఎన్నో పరిషత్తులలో పట్టణాలలో ప్రదర్శించబడి బహుళ ప్రజాదరణతోపాటు బహుమతులు ప్రశంసలు అందుకొన్నాయి

'చరమాంకం' మూడురంగాల నాటకం ఇతివృత్తం విస్తృతమైనది సాధారణమైనది కూడా ఈ నాటక రచనాకాలానికి దేశచరిత్రలో అవినీతి అధ్యాయం చరమదశకు చేరుకొన్నదనే విషయం నిర్వివాదాంశము తెల్లారితేది ఏ పత్రికచూసినా అవినీతి కుంభకోణాల మయము పార్లమెంట్ ఉభయ సభలలోనూ; రాష్ట్ర విధానసభలలోనూ అవినీతి ఆరోపణలే ప్రధాన చర్చనీయాంశాలు కరప్షన్! కరప్షన్! నలభై ఏళ్ళుగా యీ 'అవినీతి' బాగోతాలు వింటూనే ఉన్నాము. ఎటొచ్చి ఇంతవరకు దిగువస్థాయిలో ఉన్న అవినీతి ఎగువస్థాయికి చేరుకొన్నది నలభై ఏళ్ళుగా మనం సాధించిన యీ 'ప్రగతి'కి అద్దంపట్టింది యీ నాటకం జాతి మనుగడకు ఇది 'చరమాంకం' అనే హెచ్చరిక చేస్తుంది యీ నాటకం.

ఇందుగలడందు లేడను సందేహం లేకుండా సర్వాంతర్యామి అయిన నేటి ఆర్థిక, సాంఘిక రాజకీయ అవినీతిని ఎత్తిచూపడానికి రచయిత యీ నాటకంలో ఓ గట్టి ప్రయత్నమే చేశారని చెప్పాలి

గతంలో అవినీతి ఇతివృత్తముగా నాటకాలు రాలేదా! వచ్చాయి, అయితే రాతిస్థాయి వేరు పంచాయితీ ప్రెసిడెంటో, సహకారసంఘ అధ్యక్షుడో, మరేచోటా రాజకీయ నాయకుడినో అవినీతికి పరాకాష్ఠగా రంగస్థలంమీద

నిలబెట్టడం జరిగింది రాజ్యాంగానికి పునాది స్తంభాలయిన లెజిస్లేచర్, ఎక్జిక్యూటివ్, జుడీషియరీలలో, పాలకయంత్రాంగంలో ప్రధాన భాగమయిన ఎక్జిక్యూటివ్‌కూ చరమాంకం నాటకంలో ముద్దాయిగా ప్రేక్షకుల ముందు కొస్తుంది

విధాన నిర్ణయాలను అమలు పరచవలసిన బాధ్యతగల యీ ఎక్జిక్యూటివ్ విభాగానికి అధినేతలలో ఒకరయిన ప్రధాన కార్యదర్శి ఈ నాటకంలో ప్రధాన పాత్ర వి కే స్వామి ఈయన గారి చుట్టూ మిగతా పాత్రలన్నీ తిరుగుతూ ఉంటాయి స్వామి డ్రాయింగ్ రూంలోనే మూడు రంగాల నాటకం జరుగుతుంది చీఫ్‌సెక్రటరీ డ్రాయింగ్ రూం కొన్ని సన్నివేశాల్లో విష మ క్కెడ్‌గా మారిపోతూంది ప్రదర్శనానుకూలతను దృష్టిలో వుంచుకొని కొంతవరకు ఔచిత్యాన్ని వాస్తవికతను రచయిత వదులుకున్నట్టుగా తోస్తుంది

రచయిత స్వామి పాత్రమలచినతీరు ప్రశంసనీయంగా ఉండటానికి ఆస్కారం లేదు మిగతా పాత్రల రూపకల్పనలో ఉన్న నిర్దుష్టత స్వామి పాత్ర ఆవిష్కరణలో లోపించిందేమోననిపిస్తుంది ఇందుకు కారణం అర్థంచేసుకోవచ్చు స్టేట్ బ్యూరాక్రసీకి 'హెడ్'గా ఉన్నా చీఫ్‌సెక్రటరీ అధికారికి అందుబాటులో ఉండే వ్యక్తిగాదు అతడు ముఖ్యమంత్రి ఒక్కడి అదుపాజ్ఞలలో ఉంటాడు అది సీనియర్టీను కాదని జూనియర్ అయినా వార్ని ఆ పదవిలో నియమించినప్పుడే। ముఖ్య మంత్రిని ధిక్కరించి అదేమాటికి కేంద్రానికి వెళ్ళిన ప్రధాన కార్యదర్శులు అనేక మంది ఉన్నారు ప్రధాన కార్యదర్శితో మాట్లాడటానికి జంకే మంత్రులెందరో ఉన్నారు సీనియర్ ఐ ఎ యస్, ఆఫీసర్లు . చేతులు కట్టుకొని అయిన ముందు నిలబడతారు అలాంటి వ్యక్తిత్వం గల పాత్రను రంగస్థలం మీద నిలబెట్టి నాటకం ఆడించడం పెద్దసాహసం అంతసాహసం చేసిన ఘనత రామారావుకు దక్కింది కత్తిమీద సాము చేసినప్పుడు గాయాలకు బెదిరిపో కూడదుగదా। అదేచేశారు రచయిత, అందుకే స్వామి అప్పుడప్పుడూ నేను చీఫ్‌సెక్రటరీ అని 'అంటూ మనకు గుర్తుచేస్తుంటాడు. అతడు మర్చిపోయినప్పుడు స్వామిగారి భార్య గుర్తుచేస్తూ ఉంటుంది

స్టేట్ బ్యూరాక్రసీకి అధిపతి అయిన చీఫ్‌సెక్రటరీని ఆదర్శవాదిగా అందులోనూ గాంధీవాదిగా చిత్రీకరించడంలో వాస్తవికత ఎంత ఉన్నా నాటకీయత గొప్పగా ఉంది అసలు నాటకం అక్కడే మొదలవుతుంది తెరతీస్తూనే స్వామిరంగ స్థలం మీద', బిల్డింగ్ ప్లాన్, చూస్తూ దర్శన మిస్తాడు ఇక్కడ 'బిల్డింగ్ ప్లాన్' అనేది సింబాలిక్ సజెషన్ మాత్రమేనని ఉషాదేవి రంగస్థలంమీద కొచ్చిన కొద్దిక్షణాలలోనే మనకు తెలిసిపోతుంది' ఎందరో మహానుభావులు కన్న కలలకు ఇల మీద రూపురేఖలు దిద్దాలన్న తపన ఆ కాంక్ష స్వామి పాత్రలో మనకు కనిపిస్తాయి ఇక్కడ పాత్రోచిత స్వభావంలో పరిస్థితికొస్తే చీఫ్‌సెక్రటరీ అనేవాడు కూడా పెళ్ళాంతో మామూలు మనిషిలాగే మాట్లాడ రాదని పెళ్ళాం అడుగులకు మడుగులు వొత్తక పోయినా, ఆవిడ ఇష్టా యిష్టాలకు అనుగుణంగా నడుచుకుంటాడని విదితమౌతుంది హిపోక్రిసీ బ్యూరాక్రటిక్ వదనాన్ని బద్దలు కొట్టి భర్తను నేల బారుమనిషిగా దిగజార్చుతుంది ఉషాదేవి

అధికారమూ అంతస్తునీ ఉపయోగించుకొని ఇంకా పైకి ఎగబాకాలని ప్రయత్నించే భార్య, ఆదర్శ వాదిగా నవసమాజనిర్మాణానికి మౌలికమైన మార్పుల కోసం ఆరాట పడే విప్లవవాది అయిన కొడుకు చైతన్య మధ్య నలిగిపోతాడు స్వామి అస్తి అధికార ప్రాబల్యం గల బంగార్రాజు ఒత్తిడులకు తల వొంచి నిస్సహాయతను నిర్మొహమాటంగా ప్రకటించుకొనే దశకు చేరుకొన్న స్వామి మీద జాలీ అసహ్యమూ ప్రేక్షకుడికి కలగడం సహజం. స్వామిలో వచ్చిన యీ మార్పుని క్రమానుగతంగా మూడు 'రంగాలలోను చాల సహజంగా తీసుకొస్తారు రచయిత. బంగార్రాజు మామూలు 'ఏలనే ఆయినానిందు తనం నంతరించుకొన్న పాత్ర ఉషాదేవి ఇచ్చిన అవకాశాన్ని ప్రోత్సాహాన్ని వినియోగించుకొన్నాడే తప్ప తనకై తానుగా చేసిన దుర్మార్గమేమీ నాటకంలో కన్పించదు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న ఆదుర్దాను, అధికారాన్ని సొమ్ము చేసుకోవాలన్న ఆమె ఆరాటాన్ని పూర్తిగా, క్రూరంగా కూడా ఉపయోగించుకొంటాడు బంగార్రాజు ఉషాదేవి ఇచ్చిన ప్రోద్బలమూ ప్రోత్సాహంతో స్వామిని కొంతవరకు లొంగ తీసు కొగలిగిన ద్వా చివరికి బ్రహ్మాస్త్రం సంధిస్తాడు ముఖ్య మంత్రి తన అండదండలతోనే

పదవితో కీ వచ్చాడని, అలాటి ముఖ్యమంత్రి తన చెప్పుచేతల్లో ఉంటాడనే ఇంగిత జ్ఞానం ప్రధాన కార్య దర్శి పదవిని వెలగబెడుతున్న స్వామిలాంటి వాళ్ళు తెలుసుకోవలసిన అవసరం ఎంత వుందో తెలియజేస్తాడు బంగార్రాజు అంతకుమించి బంగార్రాజు రంగస్థలంమీద చూపించవలసిన క్రూరత్వం దౌర్జన్యం ఏమీ లేదు కాని రచయిత కొన్ని సన్నివేశాల్లో ఆపాత్రకు విలనీ ఆపాదించాలని, ఉద్దేశ్య పూర్వకంగా ప్రయత్నించడం జరిగింది ఇహపోతే 'మూన విలన్' ఒకటి పాత్ర నాటకంలో ఉండి తీరాలనే అభిప్రాయం నాటక సమాజాల వాళ్ళను దృష్టిలో పెట్టు కోవడం వల్లకలిగించేదేమో ననిపిస్తుంది ఇక్కడ బంగార్రాజు కోరింది, వాళ్ళ ఆక్రమించి గుడిశలు వేసుకొన్న భూమిని ఖాళీచేయించి తనకు సినిమాహాలు కట్టు కొనేందుకు ఇప్పించమని, అందుకు సంబంధించిన ఫైలు మీద చీఫ్‌సెక్రటరిని ఒక సంతకం పారేయమంటాడు మాంత్రికుడి ప్రాణం చిలక మెడలో ఉన్నట్టు నాటకానికి ఆయువు పట్టయీ సంతకంలోనే ఉండిపోయి మూడురంగాల నాటకంగ రంగ స్థలం మీద ఆ విష్కరించబడుతూంది మిగతా హంగులన్నీ సమకూర్చబడ్డాయి నాటకంలో ఎన్నో పాత్రలు నాటకీయంగా ప్రవేశించి నిష్క్రమిస్తూ ఉంటాయి.

రచయిత ఉషాదేవి పాత్రను మలిచినతీరు ప్రత్యేకంగా చెప్పుకోవాల్సి ఉంది ఒక్కగానొక్క కొడుకుని అంతలా తెక్కింరాని కాపురయవడి పోతుంది అన్ని అంతస్థులున్న బంగార్రాజుతో వియ్యమందాలని ఉవ్విళ్ళూరుతుంది ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకోలేని భర్తను పనికిమాలిన అసమర్థుడిగా భావిస్తుంది తన కడుపుతీపిని అర్థంచేసుకోలేని కన్నకొడుకుమీద ఆమె ఆగ్రహాన్ని వెలిబుచ్చుతుంది వివేకాన్ని కోల్పోయిన ఆమె ఆగ్రహం ఎలాంటిదో రతిమట్టంలో ప్రేక్షకులు చూస్తారు

సాయుధ పోరాటంతో సమాజాన్ని మారుస్తానన్న చైతన్య- గురువు వ్యాసమూర్తి హింసతో అన్నిసాధ్యంచేసే కార్మిక కర్షకులను కలుపుకొని రామరాజ్యాన్ని స్థాపించడానికి ముందడుగువేసిన చైతన్యను చుట్టుముట్టిన వాళ్ళలో ఉషాదేవి కూడా ఉంటుంది. విశ్వరూపం చూపిన మాతృప్రేమ

యీ దృశ్యంలో సాక్షాత్కారమౌతుంది ప్రేక్షకుల కళ్లముందు. బంగారాన్ని హరేరాంలో అకారణంగా వెంకటయ్య ఎందుకు తేనెలు కలుపుతాడో అనూహ్యం.

ఈ నాటికలో మరో ముఖ్యపాత్ర బ్రహ్మానందం. ధర్మా కిరసనాయిల్ కోసం భావగారికి సంబంధాన్ని పురస్కరించుకొని చిన్న సెక్రటరీ కార్య సహాయాన్ని అర్థించడానికొచ్చిన బ్రహ్మానందం మధ్యతరగతి ప్రతినిధిగా రంగప్రవేశం చేసి, ప్రజా ఉద్యమనాయకుడిగా చలామణి అవుతాడు. బంపర్ప్రైజు యిక్ సాధకుడైన గారి పారిశ్రామిక పంథనకు గుర్తై, నగరమునిషి అక్రమ అధికారులుగా పేర్చబడి నిర్వర్తిస్తారు, తనంత కామెడీ కొంత వ్యంగ్య విషాదాన్ని మిళితం చేసి రూపొందించబడిన బ్రహ్మానందం పాత్ర ప్రేక్షకుల మన సులో ఉండిపోయే పాత్ర. అలాగే తోలెతంత హాస్యాన్ని తన్మయంతో నిగడ మితమైన పాత్ర గారి పారిశ్రామికత్వం. ఈ పాత్ర ద్వారా ప్రజా కార్మిక నాయకుల బతుకుల్ని ఎండగట్టడం జరిగింది. ఉద్యోగుగా తెలిసిన వస్త్ర ఉద్య మాలు ఎందుకు అంగారిపోతున్నాయో యీ పాత్ర విశ్లేషణలో విశదం అవుతుంది.

ఈ నాటకంలో మరో విశిష్టమైన పాత్ర సిద్ధాంతి - పైకి తమాషాగా కన్పించే యీ సిద్ధాంతి పాత్ర మాటల నారుపొట్టు పాత్ర చిత్రణనే సంస్కరించు కొన్నది. ఈ పాత్రను, ఆపాదించిన నాటకీయతను ఎదిరిస్తే ప్రేక్షకుల గుండె ల్లుపించేటి కళ్ళు భిన్నంగా చేయగల పాత్ర యిది. అంతం తిరుగొంటూ పెట్టు బడి అల్లాడు ఉద్యోగి గొప్ప దేవగొట్టాలని కార్యకలాపా మామగారి సంస్కారంతో మామగారు పదేళ్లుగా ఆర్థికయవిజ్ఞానంగా యీ పాత్రద్వారా ప్రస్ఫుట కనబడుతుంది. కమ్యూనిస్టు కాంగ్రెస్, ఎంజిగ్ రంగస్థలం పిచ్చికొన్న పాత్ర ద్వారా నర వ్యాఖ్యానమూర్తి ఇద్దరు కాంగ్ ఎంజి అనేది నిర్విరామ సంఘర్షణలు దృష్టిలో ఉంచుకొని అవ్వడుంపకొవాలి క్రితం నాటకంలో గొప్ప నిమిషాలు పాత్రలు రంగస్థలంపైన ఉంటే యీ వ్యాఖ్యానమూర్తి పాత్ర చూపుతూ వివరంగా చెప్పే దిక్కారు రచయిత చేసిపెట్టారేమో తనాన్నీ తుస్సుగాను, తరతరాల అను చెప్పదగిన పైన జాతీయా పాత్రను సృష్టించి, సంఘర్షణలు సారాంశాన్ని చరిత్ర

పెట్టి రక్షగా వాడుకొన్నారు రచయిత. నాస్తిక, ఆస్తికవాదాల చర్చల్లో హేతువాదం, అతడు నమ్మిన భక్తిమీద బండారాన్ని బయటపెట్టి రచయిత దొంగభక్తులను, కపట సన్యాసులను 'పరోక్షంగా' చెప్పుదెబ్బ కొట్టడం యీ నాటకంలో చూస్తాం. విలక్షణమైన రచనా శిల్పం ఎలా వుండాలో వివరిస్తూ ఓ ప్రముఖ విమర్శకుడన్నమాటలు ''చరమాంకం'' నాటకం చదువుతుంటే గుర్తుకొస్తాయి. రచయిత ఒకగదిలో ఉన్న వస్తువుల్ని 'వర్ణిస్తూ గోడకు తుపాకి వేలాడుతుంది' అని చెప్పితే కథ పూర్తయేసరికి ఆ తుపాకి తప్పనిసరిగా పేలి తీరాలని అంటారు. అలాగే ఈ నాటక రచయిత శ్రీ బెందరు వెంకటయ్య పాత్రను కూడా గ్రాలికి పక్షవాతకుడిగా ప్రవేశపెట్టి చారిత్రాత్మకంగా పాడు కోవ కథ జరిగింది.

ఒక నాటకం ప్రేక్షకుల ఆదరణ పొందడం, విజయవంతం కావడం అనేది రచన, నటులు, దర్శకుడిపైన ఆధారపడి ఉంటుంది. ఎంతమంచి రచన అయినా తప్పుడు తారాగణం ఎంపిక, దర్శకుని లోపభూయిష్టత సర్వనాశనం అవుతుంది. అలాగే సమర్థుడయిన దర్శకుడు, ప్రతిష్ఠమైన రచన దొరికినా, మొహానికి రంగుపూసుకొని రంగస్థలం మీదకు రావడానికి ఉబలాటపడటం మినహా మరే యోగ్యతలేని నటీనటులవల్ల ప్రేక్షకులపాలిట నరకప్రాయంగా అవుతుంది నాటకం. 'చరమాంకం' నాటకం సమర్థులయిన వ్యక్తులచేత నటింపబడితే రాణిస్తుందని నిస్సందేహంగా చెప్పొచ్చు.

అయితే 'రచయిత' యీ నాటకంలో చెప్పదలుచుకున్న విషయాన్ని ప్రత్యక్షంగా, సూటిగా చెప్పగలిగారా? అంటే అవునని చెప్పలేం. కొంత ఏకాగ్రతతో చదివినా, గీటురాయి అవ్వదు. శ్రీ తారకరామారావు చెప్పదల్చుకొన్నది ఏమిటో, మనసుకు హత్తుకునేలా పాత్రల్ని, ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని ఒప్పుకోవాలి.

రంగస్థలంమీద సంఘర్షణాత్మకంగా జరిగే నాటక ప్రేక్షకులలో ఉత్కంఠ రేకెత్తిస్తూ, ఉత్సుకతను రేకెత్తిస్తుంది. స్వగతాలు మోతాదుకి మించి రంగస్థలం నడ్డివిరిచి 'ఏకపాత్ర' గా ప్రయోగము ఉన్నది

పూర్తిగా సంభాషణల మీదే ఆధారపడి నడిచే నాటకం ప్రేక్షకుల్ని పెద్దగా ఆకట్టుకోలేదు. బోరెత్తిపోయి థియేటరును వదలిపోవడం కూడా కద్దు. సంభాషణలలో ఒడుపు పదుగూ ఉండి, ఉచ్చారణలో స్పష్టత, సున్నితమైన హావభావ ప్రదర్శన, ధ్వని నిర్దుష్టత ఉంటే మాటలమీదే నడిచే నాటకమయినా రాణిస్తుంది. 'చరమాంకం'లో రచయిత సంఘటనలనూ, సంభాషణలను సమతూకంలో సంధించి నాటకానికి పుష్టిని, ఊపునూ కలిగించారు

క్లైమాక్స్‌కు చేరి యాంటిక్లైమాక్స్‌తో అంతం అయ్యే నాటకాలు అనేకం చూశాం. కానీ యీ నాటకం యాంటిక్లైమాక్స్ అందుకొన్నట్లుగా అనిపించి క్లైమాక్స్ చేరుకుంటుంది. అదే చరమాంకం ప్రత్యేకత. క్లైమాక్స్ కనిపించదు కాని వినిపిస్తుంది. రచయిత రచనా శిల్పానికి ప్రతీకగా ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతుంది యీ ముగింపు. ఆ ముగింపేమిటో నాటకం చివరిదాకా చదివితే మీకే తెలుస్తుంది. నాటక రచనలో ప్రతిభ, నైపుణ్యం గల శ్రీ తారక రామారావు ఇంకా ఎన్నో మంచి నాటకాలు రాసి తెలుగు నాటక రంగవికాసానికి, ఔన్నత్యానికి దోహదం చేస్తారని ఆశిస్తాను. ప్రయోజనాత్మకమైన ప్రగతిశీల నాటకావిష్కరణోద్యమంలో తారకరామారావు ప్రముఖపాత్ర నిర్వహించాలన్నదే నా ఆకాంక్ష. అదే కోరిక, రుచి మాట కూడా

—×—

చరమాంకం

[నాటకం]

(తెరలేస్తుంది రంగస్థలమంతా కొద్దిగా కాంతిలో వుంటుంది అలంకరణ ఉన్నతాధికారి హోదాను తెలుపుతూ వుంటుంది

పి కె స్వామి, నైట్‌గౌనుతో వుంటాడు కాఫీ తాగుతూ, బిల్డింగ్ ప్లానొకటి చూస్తూ వుంటాడు కుర్చీలో కూర్చుని

ఉషాదేవి అప్పుడే నిద్రలేచింది ఆవలిస్తూనే లోపలకు వస్తుంది స్వామి ఆమె రాకను గమనించడు ఆవిడ చిటికె వేసి)

ఉష: హాయ్! డార్లింగ్- గుడ్‌మార్నింగ్ ఏమిటి ప్రొద్దున్నే అంత దీక్షగా చూస్తున్నారు?

స్వామి నవ్వుతాడు (ప్లాన్ ఇస్తాడు ఉష ఓసారి చూసి విసుగ్గా అవతల పడేస్తుంది)

ఉష ఇదా! ముప్పయ్యేళ్ళబట్టి చూస్తున్నదేగా! అయినా మీకెలా విసుగు లేదండీ పట్టువిడవని విక్రమార్కుడిలా ఆ ప్లాన్ గురించే ఆలోచిస్తుంటారు

స్వామి: ఉషాడార్లింగ్ 'నిజమే' ముప్పయ్యేళ్ళుగా కలలు కంటున్నాను ఓ అందమైన, సుందరమైన భవనం నిర్మించాలని

ఉష, అదే నేననేది! మీరెంత బుర్రబద్దలు కొట్టుకున్నా, మీరను కున్నట్లు ఆ భవన నిర్మాణం జరగదు, ఎందుకా అతియాస?

స్వామి: సారీ! నీతో ఏకీభవించలేను మనిషికి అసాధ్యమైంది ఏదీలేదు అది నా నమ్మకం పోతే మరో విషయం నీకెన్నోసార్లు చెప్పాను మళ్ళీ చెబుతాను,

ఉష బోర్ నాకుతెలుసు ఆయన ఎవరో మహాత్ముడు కలలుగని, ఆ కలలు పండకుండానే అస్తమించి, పోతూపోతూ మీ కప్పగించాడు ఎలాగైనా ఆ భవన నిర్మాణం పూర్తి చేయమని, అంతేగదూ?

స్వామి కరెక్ట్ ఆయనకు ప్రామిస్ చేశా। ఆయన కొన వూపిరుండగా శంకుస్థాపన గూడ జరిగింది పునాదులు లేచాయి అంతే ఏండ్లు గడుస్తున్నా, నిర్మాణం అనుకున్నట్లు జరగటంలా అదే పిటీ।

ఉష మైడియర్ స్వామీ మీ రేమనుకోనంటే —

స్వామి ప్రొసీడ్

ఉష ఆ సుందర భవన నిర్మాణ బాధ్యత మీకొక్కరిదేగాదు ఇంకా చాలామందే వున్నారు ఎవ్వరికీ పట్టనప్పుడు మీకెందుకీ దురద?

స్వామి సారీ ఉషా, ఎవ్వరికివారు తమకెందుకు అనుకుంటే, సమిష్టి కార్యం ఎదీ పూర్తిగాదు మనకు స్వాతంత్ర్యం ఎలావచ్చింది?

ఉష బ్రిటిష్‌వాళ్లకు విసుగెత్తి దేశం వదిలిపోతే

స్వామి కాదు కాదు

ఉష లేకపోతే, గాంధీగారి సత్యాగ్రహానికి ఖద్దరు చాక్యాలకూ జడిసి వచ్చిందంటారా

స్వామి। అవును బలవంతమైన సర్పము చలిచీమల చేతచిక్కి చావదె, అలాగే ప్రజలు వెల్లువగాలేచి బ్రిటిష్ ప్రభుత్వాన్ని పారద్రోలారు దానికి నడిపుడు, సారథి గాంధీజీ, ఆయన తనస్వలాభం చూసుకోలేదు సమిష్టిలాభం సమాజశ్రేయస్సు ఆలోచించి నడుంకట్టి జాతిని కార్యోన్ముఖం చేసుకు మళ్లించాడు It is a fact నగ్నసత్యం

ఉష ఆల్‌రైట్ అది మీ దృక్పథం అవునూ 'అసలు గాంధీకోటి కెందుకిల్లారివ్వడు?

స్వామి: సందర్భం వచ్చిందిగనుక అంతే ప్రతివారూ సొంతలాభం కొంతమానుకుంటే, ఈ తపనం పూర్తవుతుందని, ఆ మహాత్ముని కలలు ఫలిస్తాయని నా నమ్మకం

ఉష: ఐ విష్ యు. పోతే మైడియర్ నేనొచ్చినపని మరిచాను

స్వామి: చెప్పు

ఉష: బాబాగారు రాత్రి గుర్తు చేశారు

స్వామి: రాత్రి పార్టీకి రాలేకపోయాను బాగా అలిగిందా

ఉష: మీరులేనిలోటు వుంటనేవుంది, అయినా డార్లింగ్ మీరు మరీ ఆఫీసును అంటి పెట్టుకుని పంజరంలో పక్షిలా అవుతున్నారు I dont like it పైగా మీరిప్పుడు

స్వామి: Chief Secretery ని అందుకే ఉషా పిలిచిన ప్రతిపార్టీకి రావటం, నా పదవికి అంత మంచిదిగాదు

ఉష: నేనొప్పుకోను మనిషి పైకిపోయినకొద్దీ బాధ్యతలు, బరువులు తగ్గించుకోవాలి. పరిధి పరిచయాలు పెంచుకోవాలి

స్వామి: ఫలితం?

ఉష: పేరు ప్రాభవం స్టేటస్

స్వామి: అవన్నీ నాపదవి వెంటే వుంటాయి ఉషా పైగా ప్రతివాడు నా నుంచి ఏదో ఆశించే దగ్గరకు వస్తాడు

ఉష: అందులో తప్పేముంది అధికారం అష్టకాళ్ళున్నాయి. వాటిని ఉపయోగించుకోవాలి

స్వామి: కానీ, నన్ను ఉపయోగించుకోవాలనే అందరూ చూస్తారు I don t like it.

ఉష: I like it, యూ సిల్లీ ఇలా అయితే మిమ్మల్నందరూ పిరికి వారంటారు I dont like it బావా Be dynamic

స్వామి: రాజాగారేమన్నారు అదిచెప్పు

ఉష: వారివ్వాళ వస్తామన్నారు

స్వామి: దేనికి?

ఉష: వచ్చాక వారిద్వారాగానే వింటారుగాని. వైదికై పికెట్టింగ్ కేం ప్రోగ్రాములు లేవుగా ఆయనను రమ్మని చెప్పాను

స్వామి: సారీ ఉషా నేనో కాన్ఫరెన్స్‌కి వెళ్లాలి

ఉష: అదేంకుదరదు ఇవ్వాళ ఆదివారం. నా కోసం మీరీరోజు ఎక్కడకూ పోగూడదు.

స్వామి: అలా అంటే ఎలా?

ఉష: అదే కుదరంలేదు వంట్లో బాగోలేదని కబురు చెయ్యండి (ఫోన్ మ్రోగుతుంది ఉషే అందుకుని) హలో .. అవునండీ, వున్నారండి ..

స్వామి: ఎవరూ—

ఉష: ఎవరో భగవాన్‌దాసుట ఇంకా లేవలేదండీ వంట్లో నల తగా వుంటే పడుకున్నారు, ఏమన్నా చెప్పమంటారా? అలాగే (ఫోన్ తీసి ప్రక్కన పెడుతుంది)

స్వామి: చంపేశావ్ ఉషా భగవాన్ దాస్‌ను రమ్మని నేను ప్రామిసిచ్చాను

ఉష: అందుకే స్వామీ అలా చెప్పింది ఇవ్వాళ మీరేం ఎంగేజ్ మెంట్స్ పెట్టుకోవద్దు ఆ ఫోన్ ముట్టుకోవద్దు, Agreed?

స్వామి: ఊరంతా మా ఆయనకు లోకువ, మా ఆయన సాధుభోగిష్ఠ అంటే నీలాంటిది తప్పేదేముంది,

ఉష గుడ్ బాయ్ (చేత్తో గాలిలో ముద్దెట్టుకుంటుంది)

(లోపలకు చైతన్య వస్తాడు)

చైతన్య: బాకీ, పిలో వసుంధ

స్వామి: అంత అర్జంటా.

ఉష చైతన్యా, నాన్నగారితో వసుంధ, రేపు ఆఫీసులో కలుసుకో. అంతే. ఇప్పుడు ఆయన్ను disturb చెయ్యొద్దు మీరు రాండి.

చైతన్య: అదిగాదు మమ్మీ మా ప్రొఫెసర్ గారు—

ఉష చైతన్యా- ఇప్పుడు ఆయనకు రెస్ట్ కావాలి నో ఎంగేజ్‌మెంట్స్ పదండి (ఉష-స్వామి వెళతారు)

(చైతన్య Stale అయిపోతాడు ఓ క్షణం, తలుపు తెరుచుకుంటుంది బ్రహ్మానందం ప్రవేశం)

బ్రహ్మ: ఆహా ఏమి నాభాగ్యము వెదకబోయిన తీగె కాలికి తగిలిందంటే ఇదే అవునా, ఏమిటలా గుడ్లప్పగించి నిలబడ్డావు

చైతన్య: ఏం చెప్పేదు మావయ్యా ఈ సంగతులు చెప్పు. ఇంటిముందే నా రావటం అంతా బాగున్నారా వూళ్లో

బ్రహ్మ: ఏంబాగురా! ప్రియ చైతన్యా, గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు దేశసౌభాగ్యము గ్రామ స్వరాజ్యముపై ఆధారపడి వుంది, అని ఊకదంపినట్లు, పత్రికల్లో, రేడియోల్లో, మీటింగుల్లో దంచుతారా కానీ రేమ్, పల్లెటూళ్లకంటే పట్నాలే హాయిరా.

చైతన్య: కావాలని పల్లెటూళ్లో కాపురం పెట్టి, వ్యవసాయం చేస్తున్నావుగా అప్పుడే మొహం మొత్తిందా.

బ్రహ్మ: దూరపుకొండలురా అంతే పవిత్రమైన గాలి కల్తీలేని తిండి దొరుకుతాయి, పొలికుక్కైనసరే నిజధారసుధాధర బోధకాళ్ళస్తు

అని అనుకున్నారా కానొరేయ్ ఇస్త్రీ లేనయం డబ్బులు ఎరం చేత్తో ఏసికేసి కుడిచేత్తో సరుకుపట్టుకుపోవచ్చు అప్పే అక్కడ డబ్బులిచ్చినా సరుకు దొరకదు అదిసరే, కిరసనాయిలు, చెద పది, వాసనచూసి అన్నెల్లయింది

చైతన్య: మా వూళ్ళో కిరసనాయిలు అమ్మే

బ్రహ్మ: వాడున్నాడు నెలనెలా తాలూకా వెళ్లి కోటా తీసుకుంటాడు అంకెసంగతులు చిత్రగించవలెను వాడ పొయ్యకు గట్టిగా వాతోకనాకు పింటీసి అడిగితే మర్యాదగా, నీ కాయితు దెబ్బకో తే అంటాడు

చైత: కాకీల్లాయిడు కంప్లయింట్ ఇవ్వాల్సింది

బ్రహ్మ: నడేశే! కాకులను రివే వారొకధైర్యే మమపులనురివే ఖాకొరకు ఏడిదాయివాడు అదేం లాభంలేదురా అబ్బిగా.

చైత: మరయితే ఈ అన్యాయాన్ని చూస్తూ వూరుకుంటావా!

బ్రహ్మ: ఏం! దాపమంటావా! ఒరేయ్ పూర్వం ధర్మం నాలుగుపాదాలా నడిచేదట ఇప్పుడు మూడుపీడే నడుస్తోంది అదేమిటో తెలుసా

చైత: తెలియదు

బ్రహ్మ: నీకు తెలియదని నాకుతెలుసులే నువ్వు నాలా పులిహోరతో కరివేపాకుని ఒకటి మధవతి వుమన్, రెండు మద్యం డ్రైన్ నాటుసారా, మూడోది అల్లా కిధర్ హై పైసామే హై అని డబ్బు- ఇవిగో ఈ! మూడున్నూ విలక్షులు ఏమిటో ఒరేయ్ అబ్బిగా ఓచిన్న వుపకారం చెయ్యాలిరా

చైత: దెబ్బ చేరనైతే తప్పకుండా చేస్తా

బ్రహ్మ: రహజాస్ ఫోనందుకో,

చైత్ర ఎందుకూ, ఎవరికి?

బ్రహ్మ అందుకోముందు అందుకుని మా తాశీల్దారుని పిలిచి చివాట్లు పెట్టు. వెధవ, నేను ఫలానావారి పేలువిడిచిన బావమరిదినిసార్ నాకోడబ్బా కిరసనాయిల్ పోయించండి అంటే, ఇహిహి అని వెధవ నవ్వొకటినవ్వి లేదంటాడా పైగా అంటాడు తెల్లారి లేచిందగ్గర్నుంచీ వారితాలూకు వీరి తాలూకా అని- తంటాసిన వెధవలు వస్తుంటారు వీళ్లందరి మాట వింటుంటే, ఇహమేం ఉద్యోగాలు చేసినట్లే, అని మూత్రాయింపుగూడాను ఏ్రాసివెధవ చెయ్యి పోస్తు.

చైత్ర అయ్యో అన్నదాంట్లో తప్పేముంది మావయ్యా

బ్రహ్మ తప్పులేదూ అధికాడుతా ఆ వెధవ పనికొంతరు వెధవలు-తలని కోటాంతా అమ్మేసుకుంటున్నార్రా ఇది అన్యాయంగా

చైత్ర అలా అయితే నన్నేం చెయ్యమంటావ్

బ్రహ్మ అలా కాదిగాని బావుంది మీ నాన్న పేరు చెప్పి వాడిని దబా యించు లాలు పీగతా కథ నే చూసుకుంటాను.

చైత్ర సారీ మావయ్యా చెట్టుపేరుతో కాయలు అమ్ముకోవటం నాకు గిట్టని పని

బ్రహ్మ అంతేనంటావా

చైత్ర అంతే నీ హక్కులకోసం పోరాడు అంతేగానీ ఇలా వక్ర మార్గంలో క్షణిక లాభాలకోసం ఆశించకు వస్తా

(వెళ్లిపోతుండగా సిద్ధాంతి ప్రవేశం మంత్రాలు చదువుతూ చేతిలో రాగిచెంబు అందులో దమంపాకుతో నీళ్ళు చల్లా చల్లుతూ ప్రవేశం)

చైత్ర: ఏమిటి సిద్ధాంతిగారూ ఈ తతంగం.

సిద్ధా: బాబూ! ఈ ఇంటికి గ్రహదోషముంది పైగా వాస్తుశాస్త్రరీత్యా గూడ ఈ ఇల్లు కట్టబడలేదు అందువల్ల గ్రహశాంతికి, తన్నివారణోపాయానికి పూజలు చేస్తున్నా

చైత: మా దాదీకి తెలుసా!

సిద్ధా: భలేవారు వారి అనుమతి లేకుండానా

చైత: వాగుంటె రామరాను మనం ఎరుగుతున్నామో పతనమవుతున్నామో నాకర్థంకావటంలేదు

బ్రహ్మ: నీ సందేహం నాకర్థంగాలేదురా అబ్బాయి మీకు బోధపడిందా సిద్ధాంతిగారు

సిద్ధా: వారు ఆధునికులు వారి మనోగత భావాలు మనకెలాగున తెలియును

చైత: ఇందులో తెలియనిదేంలేదు మనది మతప్రసక్తిలేని లౌకిక రాజ్యాంగం అయినా ఈ రాజ్యాంగాన్ని నడిపేవారికి మంత్రాలన్నా, వర్జాలన్నా దుర్ముహూర్తాలన్నా పట్టింపులున్నాయి ఇది హాస్యాస్పదంగాదా!

సిద్ధా: బాబూ తమ అంతర్యం నాకు విశదమవలేదు దేవుడు దయ్యం ఇవి లేవనా తమ అభిప్రాయం

చైత: వున్నాయోలేవో! మతం మూఢనమ్మకాలు వ్యక్తిగత అభిప్రాయాలు, అంతే! వాటి తాము నమ్మిన ఆదాదాలను ఇతరులపై రుద్దటం కూడనిదని

బ్రహ్మ: ఇందులో కూడనిదేముందిరా అల్లుడుగారూ ఇంటికి దోషం వుంటే

సిద్ధా: ఆ దోష పరిహారార్థం తగు నివారణోపాయాలు ఆలోచించుట ఆచరించుట దోషమా ఏమి బ్రహ్మానందముగారూ

దైర ఈ యింటికి దోషముందా।

సిద్ధా అవును

దైర ఎవరు చెప్పారు

సిద్ధా నేను నాకు తెలిసిన శాస్త్రిమున్నా

దైర। నూటయాభై సంవత్సరాలనాడు కట్టిన ఈ బంగళాకు దోష ముందని తమరు ఈనాడు నిర్ణయిస్తున్నారు అంతేగదూ। మరి న్నాళ్లుగా వున్న వాళ్లంతా హాయిగా వున్నారు వాళ్లందర్నీ వదిలిపెడించని గ్రహాలు ఈనాడు మా దాదీని పట్టుకుని, పీక్కు-తింటాయా Trash (వెధవాదు)

సిద్ధా। బ్రహ్మానందముగారూ। ఈ యువకులకు ప్రాచీనార్ష సంస్కృతిపై ఏసమెత్తు నమ్మకమూలేదు ఆధారములను తూలనాడెదరు దేవుడిని తిరస్కరింతురు ఈ జాతి మున్ముందు ఏమగునో గదా।

బ్రహ్మ, ఏమిగాదు సిద్ధాంతిగారూ వెనకటకోదేవత తాలితోతన్నిన సాహెబును వదిలేసి, దణ్ణం పెట్టపోతున్న దానయ్యకు పంగిట్టుకుందిట యిదేం న్యాయం తల్లీ అంటే ఏమందో తెలుసా

సిద్ధా। శలవియ్యండి

బ్రహ్మ। ఆ వకీరుకెలాగూ నామీద నమ్మకం లేదు వున్న బిక్కుర్థాయిని నీకేంపోయ్యేకాలం దీపం, ధూపం, నైవేద్యం పెట్టమందిట అలాగే ఈగ్రహాలు గూద నమ్మకముండే వాళ్లనే పీక్కుతింటాయి।

సిద్ధా। చక్కగా శలవిచ్చారు మరికలదా

బ్రహ్మ ఉండండి సిద్ధాంతిగారూ వదీవది నధ్బానా యింతదూరం ఏంలాభం చూడండి అరేయ్ అబ్బాయి కిరసనాయిలు కావాలిరా అంటే వీడు నావల్లగాదు అన్నాడు పోయిపోయి దబ్బా కిరసనాయిలుకోసం మాబావనడిగితే ఏం బావుంటుంది ఏమంటారు,

సిద్ధా చక్కగా శలవిచ్చారు బ్రహ్మంతటవాడు ప్రత్యక్షమై ఏమి వరము కావలెనో కోరుకొమ్మని అడిగిన మూర్ఖుడు మా మేనమామ చెప్పులో కేశనంవత ఇయ్యమని అడిగాడుట

బ్రహ్మ అంతే సిద్ధాంతిగారూ చిన్నవాళ్లవల్ల పనులుగావు పెద్దవాళ్లు చిన్నపనులు చెయ్యరూ ఏమిటో సిద్ధాంతిగారూ రానురాను బ్రతుకు కష్టమై పోతున్నది, సామాన్యులకు దీనికంతకూ కారణం ఏమిటంటారు

సిద్ధా ఏముందిబాబూ రాచరికం లేకపోవటమే బ్రిటిషువారుండగా ఇట్లుండేనా లేదు మరివ్వాళో వూరికొక నాయకుడు అందరూ పెత్తందారులే కుక్కలు చింపిన విస్తరికోలె సత్యము ధర్మము లేని రాజ్యము దయనీయముగా నున్నది

మాన్యంబులీయ సమర్థుడొక్కడు లేడు
 మాన్యముల్ చెరుప సమర్థులంత
ఎండిన యూళ్ల గోడెరిగింపడెవ్వడు
 పండిన యూళ్లకు ప్రభువులంత
ఇతడు పేదయటంచు నెరిగింపడెవ్వడు
 కలవారి సిరులెన్న గలరు చాల
తనయాలి చేష్టల తప్పెన్న డెవ్వడు
 పెరకాంత రంకెన్న పెద్దలంత

ఇట్టిదోషుల కధికారమిచ్చినట్టి
ప్రభుల తప్పంటచుమ్ము పలుకవలెను
భూషణ వికాస శ్రీధర్మపురి నివాస
దుష్టసంహార నరసింహ దురితదూర

(చివరి రెండు చరణాలు బ్రహ్మానందం గూడ సిద్ధాంతితో కలిపి చదువుతాడు)

బ్రహ్మ ఆహా! ఆహా! ఏంబాగా శలవిచ్చారు సిద్ధాంతిగారు

(ఉషాదేవి ప్రవేశము)

ఉష సిద్ధాంతిగారూ ఆయన స్నానంఅయింది మీకోసం చూస్తున్నారు (సిద్ధాంతి వెళతాడు) ఏదా నువ్వెప్పుడు రావటం। అంతా కులాసాయేనా?

బ్రహ్మ అహా। ఏదో నీదయవల్ల ఇలావున్నాం అమ్మదూ పల్లెటూళ్ళల్లో బ్రతకటం చాలా కష్టంగావుందే।

ఉష ఆదేమిట్రా, ప్రణాళికల మీద ప్రణాళికలు, గ్రామాల అభివృద్ధి అని ఘోషిస్తుంటే నువ్వేమో ఇలా అంటావ్।

బ్రహ్మ అంతేనే, పేరు పెద్దది, నోరు పట్నాలదీ ఊరికో బస్సున్నారు మ వూరికీ ఓ బస్సువేశారు మంత్రిగారితోపాటు ఒకేసారి వచ్చింది మళ్లీ ఆ పులేదు. అదేమంటె రోడ్డు బాగోలేదు అన్నారు వూరికి కరెంటు వచ్చిందా, అదీ అంతే గాలివానొస్తే కరెంటు వుండదు ఎండాకాలం కరెంటుకోత। ఏం చెప్పమంటావులే మాభాగ్యం అరచేతిలో వైకుంఠం

(బయటినుంచి హరిశ్చంద్రుడు ప్రవేశం)

హరి నమస్కారం తల్లీ (సాష్టాంగ దండప్రణామం చేస్తాడు)

ఉష। ఆదేమిటయ్యా లే లేముందు ఊ లే। ఏమిటిదంతా। వెంక టయ్యా - వెంకటయ్యా

హరి। అమ్మా హరిశ్చంద్రుణ్ణి ఇంటిపేరు గాలి

ఉష అదిసర్లే అసలు సంగతేమిటి?

బ్రహ్మ ఏదన్నా చందాకొచ్చాదేమో।

హరి కాదు బాబూ।

ఉష। ఉద్యోగం కావాలి అంతేనా?

హరి. వేలమంద్ర తల్లీ! అందుకే ఇలా మర్త్యలోక జీవితం గడపుతున్నాను

ఉష ఎందుకొచ్చావ్.

హరి మీరు అంటిస్తానంటే రహస్యంగా చెబుతా.

బ్రహ్మ! నేనలా ఆ గదిలో వుంటాలే (వెళతాడు)

ఉష. నాకు టైంలేదు చెప్పు త్వరగా.

హరి. అమ్మమ్మ అలా కసిరితే అసలు చెప్పలేను ఆ తర్వాత మీదయ.

ఉష. మూరు హరిశ్చంద్రుడుగారి నాకు క్షణం తీరికలేదు నన్ను నిలిపేసి హరికథ చెబుతానంటే కుదరదు

హరి అయితే అమరణ నిరాహారదీక్షమూనుతా.

ఉష. ఇక్ తండ్రీ! నాకవతలం పోలీసు వస్తున్నాయి. యింటికి పెద్ద తాళ్ళోస్తారని కబురొచ్చింది యిలా వేధిస్తావుంటే ఎలా.

హరి. తమరలా అంటే చిన్నవాణ్ణి నామొర ఎవరు అంటిస్తారు? నాకు దిక్కెవ్వరు.

ఉష నావల్ల ఏంగాదు వెళ్ళి ఏ నాయకుడినో మరెవరినో ఆశ్రయించు వెళ్ళు

హరి. అంతేనా! మీరు సాక్షాత్తు పేదలపాలిట కల్పతరువని విన్నాను ఎందరో తమ పూజా గృహాల్లో తమ ఫోటోను వుంచుకుని మాయింటి దేవత అని కొలుస్తున్నారు మీరు అమ్మ, అమ్మలకు అమ్మ అని భజనలు చేస్తున్నారే ఇదంతా అబద్ధమా.

ఉష మూరు హరిశ్చంద్రుడూ, భజన మానేసి ఈ భజనలు ఏ పెద్దవాళ్ళ తోనో చెయ్యి నీకోరిక తీరుతుంది పైకొస్తావు

హరి. లాభంలేదు తల్లీ, నాయకులన్న ప్రతివాడి ఇంటిముందూ కొల్లేటి కొంగలా లైనులో జనం వున్నారు ఆ లైనులో నిల్చుంటే

మనవంతువచ్చేసరికి, ఆ నాయకుడు పదవిలో వుండొచ్చు లేదా ఆడే ముంద మెయ్యొచ్చు ఇక నాటోటిదానికి దారిగోదారే. పైగా ఓ నాయకుడి ఇంటిముందు లైనులో నిలబడ్డామని తెలిస్తే పురొకడు రానియ్యడు అమ్మా నావల్లగాదు, లైనులో నిలబడటం అందేత

ఉష॥ పోనీ నన్నేం చెయ్యమంటావు?

హరి॥ ఏంలేదుతల్లీ నాకు చదువురాదు ఆస్తిలేదు ఎన్నికల్లో నిలబడ దామంటే నాకుంపోళ్ల ఉతగాలేదు తప్పితేదు ఇహమీరే దిక్కు.

ఉష॥ రామచంద్రప్రభో! నన్నేం చావమంటావు

హరి॥ తల్లీ అయ్యగారితో చెప్పి గాలిహరిశ్చంద్రుడు బహుయోగ్యుడు మనవాడు అతన్ని ఓ కమిటీలో వెయ్యండి ఓ కంపెనీకి డైరెక్టరుగా పారెయ్యండి నేనెప్పుడుతాను తమపేరు చెప్పుకుని పైకొస్తాను

ఉష॥ ఉహూ! బాగుంది నర్లేవెళ్ల ఇదిగోచూడు, ఇలా నన్ను పట్టుకుంటే పనవుతాయని నీకెవరు చెప్పారు

హరి॥ గ్రహించాను తల్లీ!

ఉష॥ అవా! ఎలా?

హరి॥ నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పెయ్య మంటారా?

ఉష ఈ ఒక్కసారికి నిజమేచెప్పు

హరి॥ అలనాం భారత సాధువుల సంఘం ప్రారంభోత్సవం తమరిచేతి మీదుగా జరిగింది సింహాల క్లబువాళ్లు వీరోళ్లకు కళ్లజోళ్ళు మీచేత యిప్పించారు ఐదు నక్షత్రాల హోటలుకు మీరే శంకుస్థాపన చేశారు హరిజనవాడతో లైట్లు మీరే వెలిగించారు ఇవన్నీచూసి గ్రహించాను తమరు గొప్పోరి భార్యేగాదు, నిజంగా మీరే గొప్ప అని.

ఉష। ఉహూ। చూడు హరిశ్చంద్రుడూ, నీ తెలివికి చాలా సంతోషం వేస్తోంది।

హరి। మళ్లెప్పుడు రమ్మంటారు

ఉష మళ్లా ఇలా ఇంట్లో తారటడి అల్లరి చేశావంటే పోలీసుల్ని పిల్చి కొట్టో వేయిస్తాను అండర్‌స్టాండ్ గెటవుట్। వెంకటయ్యా।
(వెంకటయ్య ప్రవేశం యూనిఫారంలో)

వెం। టయ్య। అమ్మా। ఇక్కడేవున్నాను

ఉష। ఈయన్ను లోపలికెందుకు రానిచ్చావు బాబు, మళ్లీ పావలా పరకా పుచ్చుకుని ఎవర్నిపడితే వాళ్లను లోపలకు రానిచ్చా వంటే నీ ఉద్యోగం తీసేయిస్తాను తెలిసిందా మీరు వెళ్లండి (హరిశ్చంద్రుడు వెళతాడు) ఇప్పటిదాకా ఎక్కడి కెళ్లావ్।

వెంక। నేనా అమ్మా అలా స్మోకింగ్‌కు వెళ్లా '

ఉష। దామిట్। మరోసారి ఇలాచేశావంటే జాగ్రత్త చూడు అయ్యగారు ఇవాళ ఎవర్నీ చూడరు ఫోనొచ్చినా ఆదేచెప్ప ఇక్కడేవుండు।
(వెడుతుండగా ఫోన్ మ్రోగుతుంది వెంకటయ్య అందుకుని 'హల్లో' అంటాడు)

ఉష। ఎవరది (ఫోన్ అందుకుని) హలో నేను ఉషాదేవిని ఆ। ఓ మీరా। చెప్పండి యంగ్ ఉమెన్స్ ఆర్గనైజరా వుంది ఉ ఊ చాలా థాంక్స్ చూడండి మీరేమీ అనుకోవద్దు ఆహ అదిగాదు ఇప్పటికే, ప్రతి సభలోనూ నేనే కనబడుతున్నా నని కొందరేదుస్తున్నారు నో నో అదికాదండి అబ్బా యిలా బలవంతం చేస్తేఎలా। మీరోసారిరండి మాట్లాడు కుందాం అలాగే। (ఫోన్ పెట్టేస్తుంది బ్రహ్మానందం ప్రవేశం ఫోన్‌లో మాట్లాడుతుండగానే।) మాతావురా బ్రహ్మం ఆయన ఉద్యోగంగాదుగానీ।నన్ను జోరీగల్లావట్టి పీకేస్తున్నారు

అది చెయ్యండి, ఇదిచెయ్యండి అని కాదంటే నిష్టూరాలు. ఏమిటో (వెతుకుతుంది)

బ్రహ్మ: వెంకటయ్యా చూడబోతే ఏనుగు బాధలు ఏనుగువి, ఈగబాధలు ఈగవీ లావున్నాయి

వెంక: అంతేగదండి. బాబూ నేను కొత్తలో ఉద్యోగంలో చేరినప్పుడు ప్యూను పనిఅంటే పాడిఆవు లాంటిదండి జీతం పాలిక పైన ఎంతలేదన్నా మరోపదక వచ్చేవండి అప్పే ఇప్పుడు పైసా యిచ్చే పిటీషనేస్తన్నారండి జనం

బ్రహ్మ: అంటే ప్రభుత్వోద్యోగం లాభం లేదంటావా?

వెంక: ఛ ఛ కుక్కబ్రతుకుగదండి యిది మాపైవాళ్ళు మొక్కుల్నే తిరతాడు బయిటోడు నరేసరి ఇంటోడు ముండా అంతే, దారేపోయ్యేవోడు దొంగముండా అంటాడు

బ్రహ్మ: నేనమ్మనయ్యా మాకు తెలిసిన ఓ ప్యూను వున్నాడు అతు ఉద్యోగం ఎప్పుడుచేస్తాడో ఆ పైవాడికే ఎరుక ఉదయం పాల వ్యాపారం, పగలు వడ్డీ వ్యాపారం, రాత్రి నాటుసారా దుకాణం నడుపతాడు వాడిమీద పిటీషన్ల వర్షం అయినా అడిగి కదిపిన వాడులేడు

వెంక: ఏమో బాబూ. నేనయ్యగారి దగ్గర పనిచేస్తన్నానా. అప్పే ఆరు లిపదు ఇకనా కేంవుంది? వదగడుపు ప్పు, ఓపావలా పారెత్తకండి రెండు చుట్టలు తెచ్చుకుంటా పక్కులాగేస్తున్నయ్యి

బ్రహ్మ: నువ్వు లేగేది లంచమా, మామూలా బహుమతా.

వెంక: ప్యూనెవవని లంచం తీసుకోనండి పావలేగదండి అతి/ండి అందుకని బహుమతీగాదండి

బ్రహ్మ: సరే ఎవలా ఇస్తాగానీ, ఓ సిగరెట్టునాయిలు తెచ్చి యిచ్చి పో.

వెంక: ఏటండీ మరీ ఇద్దిత్రం పావలాకు సిరగనాయిలు. అందుకే 'మా

దబ్బా ఎలా వస్తదండీ బాబూ దానికి ఖర్చవుద్దండీ।

బ్రహ్మ అందే లంచం యివ్వాలా।

వెంక అంతేగదండీ

బ్రహ్మ నేను స్వామిగారి వేలువిడిచిన బావమరిదిని, ఆ సంగతి గుర్తుం చుకో।

వెంక బాబూ। మీరు వేలువిడిచిన బావమరిది అయ్యేది, వేలువిడవని బావగారయ్యేది ఏంలాభంలేదు కిరసనాయిలు కావాలంటే అంతే మరి

బ్రహ్మ మా బావతో చెబుతాను

వెంక బ్రహ్మదేవుడితో మొరెట్టుకున్నా లాభంలేదు దూల్సబాబూ। అటిని అతిక్రమించటం ఎవ్వరి తరంగాదు.

బ్రహ్మ పిటీషను పెడతా।

వెంక అదిగూడ బాబూ పైనతిస్తేనే పరిశీలించేది।

బ్రహ్మ అంతేనా?

వెంక। అంతె వెనకటికి మీలోటి వారొకరు మంత్రి మావాడు, అని కరణానికి మామూలు ఇవ్వక ఎగనామంపెడితే, ఆ కరణం ఏంచేశాడో తెలుసా।

బ్రహ్మ ఏం చేశాడు

వెంక। అయితే యిదిగో బంజరుభూమి నెంబరు మంత్రిగారికి పోయి అర్జీపెట్టుకో అన్నాడు వీడు అర్జీపెట్టుకున్నాడు అంతే, అదికాభూమి దక్కలేదు

బ్రహ్మ ఏం?

వెంక కిలెక్టేరు భూమి దఖలు పరచటానికి పోతే ఆ భూమి, కరణం పోడు ఇచ్చిన నెంబరు భూమి స్మశానం అద్దదీ సంగతి కలెక్టేరు కక్లెక్రపేసి కరణాన్ని కానుకో లేదా బాబూ। అందుకే

అదు నీకు నామం పెట్టాడు అని అన్నాడు, కనుక బాబూ కొన్ని పన్లకి, ప్రభుత్వంలో పరపతి లాభంలేదు

బ్రహ్మ శివ శివా! (పోబోతాడు)

వెంక బాబూ కిరసనాయిలు వద్దా

బ్రహ్మ వద్దు కట్టెలతో కాలక్షేపం చేస్తాను

వెంక మరి నా పావలా

బ్రహ్మ ఇవ్వను లంచం, బహుమతీ, మామూలు ఇవ్వను (వెళతాడు)

వెంక ఛ ఛ, వెధవబ్రతుకైపోయింది గడ్డివామిదగ్గర కుక్కకావలా అయిందీ ఉద్యోగం తెల్లారిందగ్గర్నుంచి పదిపైసలన్నా బోణీ కాలేదు

(లోపల్నుంచి చైతన్య పుస్తకాలతో బయటకు వెళుతూ ఆగి)

చైతన్య ఆ, చూడు వెంకటయ్యా! నే బయటకు వెళుతున్నా నాకోసం మా ప్రొఫెసర్ జ్ఞానమూర్తిగారొచ్చినా, ఫోన్ చేసినా నేను బయటకెళ్లానని చెప్పు ఏం!

వెంక! అలాగే బాబూ (బయట నుంచి హరేరాం ప్రవేశం)

చైతన్య! (హరేరాంతో) మీరు?

హరె నా పేరు హరేరాం క్రిష్ణభక్త సమాజం నడుపుతున్నాను

చైతన్య I See! మీ సమాజం ఉద్దేశ్యాలు తెలుసుకోవచ్చా

హరె! Very glad క్రిష్ణస్వామి ఒక్కడే దేవుడు He is Incarnation of God! ఆయన గురించి భజనచేసి కీర్తనలుపాడి, యూనివర్సను తెలుసుకోవచ్చు అదే ఈ ప్రపంచాన్ని రక్షిస్తుంది

చైతన్య! అంటే, మీరు అపార్థంచేసుకోవద్దు భజనలు కీర్తనలుపాడి,

మైమరచి, మనిషి సోమరిపోతు అవుతాడు ప్రజలంతా చైతన్య రహితులవుతారు అప్పుడు ఏమవుతుంది?

హరి అంతా ఆ శ్రీకృష్ణస్వామి స్వరూపమే ఆయనే రక్షకుడు శక్తి ఉంటుడు ఆయనకు అసాధ్యమైంది, చెయ్యలేనిది ఏంలేదు మీరు ఆ పుస్తకాలు చదవండి అందులో అంతా వివరించారు.

చైతన్య Thank God నాకు వీటిమీద నమ్మకంలేదు నా దృష్టిలో మానవుడే మహనీయుడు మానవుడు రాగద్వేషాలు, మత మౌఢ్యం, జాత్యహంకారం వదులుకుంటే విశ్వమానవుడు అవుతాడు అతడే దేవుడు ప్రపంచంలో ఆకలి, అజ్ఞానం, అంధకారం అప్పుడే తొలగుతాయి అప్పుడే సమసమాజం ఆవిర్భవిస్తుంది

హరి నో, నో, May I knew your name

చైత చైతన్య,

హరి మిస్టర్ చైతన్య మీరు తప్పుదోవలో వున్నారు మెటీరియలిజం, మార్క్సిజం, కమ్యూనిజం యివన్నీ మీలాంటి యువకుల్ని తప్పుదారిలోకి నడిపిస్తున్నాయి

చైత సారీ. మీ యిజాన్ని కాదన్న వాళ్లంతా కమ్యూనిస్టులూ, మతాన్ని వద్దన్న వాళ్లంతా దాద్యాకులు అనుకోకండి. వస్తా మళ్లీ తీరిగ్గా చర్చించుకుందాం (వెళతాడు)

హరి నాయనా ఇతను

వెంక అయ్యగారి కొడుకు శేఖరు.

హరి ఓ, విజిటింగ్ కార్డ్ ఇవ్వు

వెంక, ఎవరికియ్యమంటారు

హరి ఉషాదేవి గారికి

(వెంకటయ్య వెళ్ళిపోతుండగా లోపల్నుంచి P K స్వామి కట్టుపంచె, ఉత్తరీయం, నుదుట బొట్టు, చెవుల్లో తులసిదళాలు, మెళ్లో తులసిమాలతో వస్తారు, ఆయన వెనుక సిద్ధాంతిగారు)

స్వామి: ఎవరు! ఎవరు కావాలి?

వెంక: అమ్మగారితో పనుంది సార్

స్వామి: వస్తాను అలా కూర్చోండి ఆ సిద్ధాంతిగారూ చెప్పండి ఆ పై అల్లుడికి Transfer అంతేగా! చూద్దాం! ఆ! వెళ్ళిరండి,

సిద్ధా: తమరికి ఆ పరమేశ్వరుడి స్వరూపంగా ఎంచుకుని, నమ్ముకుని వున్నాను అంతా మీదయ మరి రేపు సాయంత్రం అభిషేకం చేయిస్తాను

స్వామి: మంచిది. (సిద్ధాంతి వెళతాడు)

స్వామి: (హరిరాంతో) నిలబడివున్నారేం కూర్చోండి ఆ వెంకటయ్యా వారేం పుచ్చుకుంటారో అడిగి తెచ్చి ఇవ్వు!

హరి: తమరితో నా కంతగా పరిచయం లేదు మేడంగారికి నా సంగతంతా తెలుసు

స్వామి: I see నాకు కంటె ఎక్కువ మా ఆవిడకు Public contacts ఎక్కువ మంది సోషల్ వర్కర్ ఆ వస్తుంది కూర్చోండి

హరి: నేను తమరితో మాట్లాడదామనే వచ్చా

స్వామి: Is it Official Obligations అయితే రేపు ఆఫీసుకురండి నేను ఇంటి దగ్గర ఆఫీసు విషయాలేం మాట్లాడను అది నా ప్రిన్సిపుల్ మీరు వినేవుంటారు

హరి: ప్రైవేటు పనే,

స్వామి: అయితే చెప్పండి ఆ వెంకటయ్యా నువ్వు బయటవుండు,

PA వస్తే వుండమను చెప్పు (వెంకటయ్య వెళ్లాక) చెప్పండి What Can I do for you ?

హరె: (సంచి లోంచి కొన్ని పుస్తకాలు తీసి టేబుల్ మీద వుంచి) ఇవి మా లిటరేచర్. మా క్రిష్ణ భక్త సమాజం కార్యక్రమాలు అంతర్జాతీయంగా, జాతీయంగా చాలావున్నాయి మీలాంటి గొప్పవాళ్ల పెద్దవాళ్ల ఆశీస్సులు, అండదండలు అందించారు మాకు

స్వామి I see మీ సమాజం గురించి విన్నాను

హరె మాకు ప్రచారం గిట్టదు, మావాళ్లంతా dedicated souls క్రిష్ణభక్తులు అంతే. అయినా, మమ్మల్ని గిట్టనివాళ్ళు వాళ్ల పెయింట్స్, పిల్లవంచమాంగదళం అంటారు అది నిజంగాదు

స్వామి కరెక్ట్ ఆ చెప్పండి నేనేంచెయ్యగలను

హరె క్రిష్ణ మందిరం అంటే ప్రార్థనకు హాల్ లైబ్రరీ ఇవి కట్టాలనుకుంటున్నాం యూనివర్శిటీ ప్రొఫెసర్స్, పెద్దపెద్ద కంపెనీ డైరెక్టర్లు, సైంటిస్ట్స్ అంతాకలసి ఓ కమిటీగా ఏర్పడ్డారు. ఆ కమిటీకి మీరు చీఫ్ ప్యాట్రన్‌గా వుండాలి ఉషాదేవి గారికి తెలుసు.

PK. అరెరె. మా ఉష మీకు చెప్పలేదేమో. నేను చీఫ్ సెక్రటరీ కాక ముందు ఎన్నో సంఘాలకు, కమిటీలకు ఆర్గనైజేషన్స్‌కు ప్రెసిడెంట్‌గా ప్యాట్రన్‌గా వుండేవాడిని ఏదో శక్తనైన సాయం చేస్తుండేవాడిని కానీ చీఫ్ అయ్యాక అన్నిటినీ వదిలేసుకున్నా. ఎందుకంటే నేను చాలా ప్రిన్సిపుల్డ్‌గా వుండాలికదా. It is my duty ఆ- Thank God, మీరేం అనుకోవద్దు

హరె: అదిగాదుసార్. మాది ఇంటర్ నేషనల్ ఆర్గనైజేషన్

PK అవునవును నాకు తెలుసు. ఒక విధంగా మీలాంటి సంస్థలతో

ఎసోసియేట్ కావటం ప్రివిలేజ్‌గూడ కాని, మీకు తెలియన్దే ముంది నేను గవర్నమెంట్ First Servent ని గదా। ఆ। అందువల్ల కాంట్రాక్ట్ రూల్స్ వర్మిట్ చెయ్యవు ఆ। నే కిస్టైర య్యాక నేనే మీ భజన సమాజంలో చేరతాను ఏం!
Best of luck వస్తా (వెళతాడు)

(హరేరాం ఏం చెయ్యాలో తోచక నిలబడి వుంటాడు ఇంతలో వెంకటయ్య హడావుడిగా వచ్చి)

వెంక। బాబూ। మీవవైపే వెళ్లండి. (ఖాళీ కుర్చీలోనాల్ని వెళ్లి డోర్ కర్టెన్ ఎత్తి పట్టుకుని) దయచేయండి సార్।

(బయట నుండి బంగార్రాజు ప్రవేశం ఓ చేతిలో పారిస్ సిగరెట్ టిను, మరో చేతిలో హ్యాండ్ బ్యాగ్‌తో)

వెంక। అయ్య రాజుగారూ। ఇలా , ఇలా దయచెయ్యండి

(బంగార్రాజు కూర్చున్నాక వినయంగా చేతులుకట్టుకుని వెంకటయ్య)

వెంక ఏం తెమ్మంటారు

బంగా। ఏం వద్దోయ్ . ఇంతకూ మీరెవరు ,, నిలబడేవున్నారు కూర్చోండి

(హరేరాం కూర్చుని)

హరే। క్రిష్ణ సమాజం గురించి వినేవుంటారు. దాని కార్యదర్శిని పేరు హరేరాం

బంగా అవునండి విన్నాను కార్లోపోతూ చూశాను చాలా బావుంది.

హరె తమరి పేరు

వెంక వారు బంగార్రాజు గారు, రేసుకోర్సు ప్రెసిడెంటు సంఘానికి అధ్యక్షులు, చిత్ర పంపిణీదారులు, ,

బంగా। అబ్బా వెంకటయ్యా, మరి పొగిడేస్తున్నావు నాకిలాంటివి గిట్టవు పెద్దాయన అన్నట్లు, నేను ధర్మకర్తను అంతే।

హరి। తమరు మా సమాజానికి

బంగా। అలాగే। ఓ రెండు లక్షలు ఖర్చైనా తర్వాత మా ఇంటికి వచ్చి పట్టుకుపోండి

హరి। చిత్తం- వస్తానండి (నమస్కారించేసి వెళ్ళాడు)

వెంక। అమ్మాగారికి మేం అంటే చిన్నచూపు,

బంగా। వెంకటయ్యా నాకంతా సమానమే యిదిగో యింత పాకెట్ పట్టు తీసుకో। ఇప్పుడు వీళ్ళనే తెచ్చాను తీసుకో। చూడు ఎవరితో ఉద్యోగం అడిగావ్ గదూ తప్పకుండా, తర్వాత ఆఫీసుకొచ్చి కలుసుకో। ఏం

వెంక। అలాగే అయ్యా। తమలాంటి మారాజులుంటే మాకేటితోటు, అయ్యా తమరొచ్చినట్లు అయ్యగారితో చెప్పమంటారా।

బంగా। చెప్పకావా। చూడు యింత (పదిరూపాయలిచ్చి) కాఫీత్రాగు ఏం। అమ్మగారితో నేవొచ్చానని చెప్పు- అంతే ఏం।

వెంక। అలాగేనయ్యా (లోపలకు వెళ్ళబోతుండగానే దేవి ప్రవేశం)

ఉష। అరెరె ఎంతసేపైంది రాజాగారొచ్చి

బంగా। ఇప్పుడే

ఉష। ఆ। చూడు వెంకటయ్యా, అయ్యగారితో చెప్పు రాజాగా రొచ్చారని।

బంగా తొందరేంలేదు వెంకటయ్యా నువ్వెళ్ళి అలా బయట కూర్చో (వెంకటయ్య వెళతాడు) కూర్చోండి ఉ, చెప్పండి ఏమంటు న్నారు స్వామిగారు

ఉష నే ననలేం చెప్పలేదు

బంగా అదేం।

ఉష ఆయన ఒక్కోసారి చాలా మొండిగా బిహేవ్ చేస్తారు

బంగా నేను గాంధీవాదినే అయితే ఏంలాభం అనుకున్నా

ఉష: కరెక్ట్।

బంగా ఈ సంగతి ఆయనకు చెప్పాల్సింది ఆయినా చూడండి దేవి గారూ స్వామిగారేం ఉపకారం చెయ్యక్కర్లా అడ్డంరాకుండా వుండేచాలు।

ఉష మీకొబ్బరుగా। మాట్లాడండి

బంగా। తప్పకుండా మీ పెద్దల్లుడు గుజరాత్‌లో గవర్నెంటి తమ్ము నండి మా కంపెనీలో చీఫ్ అకౌంట్స్ ఆఫీసరు ఉద్యోగం ఖాళీవుంది ఏమంటారు।

ఉష అలాగే। మీరు చెప్పాక కాదనేందుకు లేదుగదా

బంగా నేనేం కోరుతున్నా అంటే, చీఫ్ మినిస్టర్ మావాడే। ఏమంటారండీ, ఒరేయ్ రాజా ఫైలు సవ్యంగా నాదగ్గరకు తీసుకరా చేర్పాలు చెప్తాను, అంటాడు అంతా సరిచూసేగాను మీరు ఊ అంటే

ఉష। మీరంపీ గౌరవమే. కాదనకపోవచ్చు

బంగా। మీరుండగా నాకెందుకూ భయం। పోతే, స్వామిగారు రాష్ట్రాధ్యక్షు, గవర్నరుగానో, లేక ఎంబాసిడర్‌గానో వెళ్లే అవకాశాలున్నాయని విన్నాను వారంటటి యోగ్యతలను సమర్థులు. నాకు తెలుసు, నేనున్నాను

ఉష। వారిని పిలుస్తాను

బంగా, చూడండి। మీరూ, నేనూ వారు అంతే మరెవ్వరూ లాగాధథు

నేను వారితో తీరిగ్గా మాట్లాడాలి చెప్పానుగా రాత్రి

ఉష వాడిపూట ఎంగేజ్‌మెంట్స్ అన్నీ కాన్సిల్ చేసుకున్నారు

బంగా। నాకు తెలుసు మీరే చేయించి వుంటారు అన్నట్లు నన్నడిగితే మొగవాడు బాగువడాలన్నా, చెడిపోవాలన్నా ఆడవాళ్ళే ముఖ్యం ఏమంటారు ఇది నా అభిప్రాయం గాదు సుమా।

(PK స్వామి సూట్ వేసుకుని)

PK। వెంకటయ్యాళ్ళ అదే రాజాగారేవ్వతూ రాకటం।

బంగా ఏది ఇవ్వాలే మీరున్నారు నాకోసం చాలా సంతోషం

PK। ఉషా రాజాగారొచ్చారు మరి వారికి ఏం ఇస్తావు కాఫీ టీ।

బంగా అమ్మమ్మ అవేంవద్దు చూడండి స్వామిగారూ మా పెద్దాడు అమెరికా వెళ్ళొచ్చాడు నేనే రమ్మన్నాను. అరేయి, భారత దేశం బంగారు భూమి నీ చదువు, శక్తిసామర్ధ్యాలు ఆ దేశం కోసమే ఉపయోగించాలి అన్నాను వాడు OK అన్నాడు మర్చిపోయినా ఈ పాకెట్ తీసుకోండి

PK। ఏమిటో అది।

బంగా। చెప్తా మావాడు ఫ్రాన్స్ నుంచి మీకోసం తెచ్చాడు షాంపేన్. ఒక్క పెగ్ వేసుకుంటే చాలు। తీసుకోండి।

PK నేను గాంధేయవాదిని। రాజాగారు మర్చిపోయ్యారేమో।

బంగా అమ్మమ్మ గుర్తే. నే చెప్పా మావాడికి చాలేమంటాడంటే త్రాగితే తప్పేముంది రాదీ అయినా ఇది మహారాజులు, మహాత్ములు త్రాగేది కనుక మీ యిష్టం ఏందేసినానరే। అన్నాడు ఆల్ రైట్। నాకు మీరంటే ఎనలేని గౌరవం కనుక మీరేం చేసు కున్నానరే। వాడిమ్మన్నాడు, మీకిచ్చేను।

ఉష॥ రాజుగారంత ప్రేమగా ఇస్తుంటే వద్దనగూడదండీ

PK Ok, Ok చెప్పండి రాజాగారూ।

రంగా నా సంగతి నే చెప్పకోకూడదు దేశంలో ప్రొహిబిషన్ చాలా Strict గా అమలు పరచాలండీ, లేకపోతే చూడండి, అలగా జనం పూటుగా తాగేసి, తెల్లార్లూ ఒకటే అల్లరి అగడాలు

ఉష ఏమైంది రాజా గారూ

రంగా చెబుతా। స్వామిగారూ। ఇదివరకెప్పుడో ఓ ఎకరాలు కొన్నా ఖాళీగావుంటే పిచాయిక్కాని పిల్చి వెధవల్లారా ఇక్కడ గుడిసె లేసుకు బ్రతకండిరా అన్నా వాళ్లు వేసుకున్నారు

ఉష। ఇప్పుడేమంటారు అక్కణ్ణుంచి లేవమంటారా

రంగా। అంతే ఉషాదేవిగారు బాగా గ్రహించారు మా పెద్దాడు ఆ స్థలంలో ఇంటర్నేషనల్ హోటల్ కడదాం అన్నాడు సరేకాని యిప్పమన్నాను అదీ సంగతి వాళ్లలేవరు పైగా చీప్ మినిష్టరు గారు date ఇచ్చి హోటల్‌కు శంకుస్థాపన చేశేద్దాం అంటున్నాడు,

ఉష ధీమండీ ఈ అలగాజనం ఎక్కడపడితె అక్కడ ఖాళీస్థలాలు ఆక్రమించేసి, సిటీ అంతా పాడు చేస్తున్నారు పైగా ప్రభుత్వం వాళ్ళుగూడ వాళ్లకు సపోర్ట్

రంగా। అమ్మా అలా అనకండి నేనొప్పుకోను. భారతదేశమంటే ప్రజలే గదమ్మా వాళ్ల పురోభివృద్ధికి మనమంతా కృషిచేయ్యాలి తప్పదు ఏమంటారు స్వామిగారు

PK కరెక్ట్।

రంగా మీరోసారి వస్తే ఆ స్థలం చూద్దురుగాని ఏమంటారు

PK। చూద్దాం యిప్పుడేం తొందర

రంగా। అలాగే తొందరేంలేదు చూడమ్మా స్వామిగారి ఎదుట చెప్పకూడదుగానీ, చీఫ్‌మినిష్టరుగారికి వీరంటే ఎంతో గౌరవం.

నాతో నిన్నే అన్నారు స్వామిలాంటి ఆఫీసర్లు అరుదోయ్‌రాజా ఎంత నిజాయితీ, ఎంత నిక్కచ్చి। అలాంటి వాడింతవరకొస్తే, ప్రభుత్వం ఇంత సవ్యంగా నడుస్తోంది అని అప్పట్లో మీ చైతన్య ఏదీ।

ఉష బయటకెళ్లాడేమోనండి

బంగా మా అబ్బాయివాడు, మీ అబ్బాయిగారు క్లాస్‌మేట్స్‌గదా మావాడు అంటాడు, నాన్నా, చైతన్య ఆలోచనలు, ఆశయాలు తెలియక్లి గవర్స్ ఏమైనా స్వామిగారు అదృష్టవంతులు అయితేనే, అనురాగం గల భార్య, అణిముత్యాల్లాంటి సంతానం ఏమిటో।

PK: రేపు ఆఫీసుకురాండి, మీ file చూద్దాం।

బంగా అలాగే। అయినా స్వామిగారూ మనం మిత్రులం ఆ సంగతి మర్చిపోయి, నిష్పాక్షికంగా ఫైలుమీద నిర్ణయం తీసుకోండి

ఉష - బాబాయిగారూ, మీరు నిశ్చయంగా వుండండి. అంతా వారు చూసుకుంటారు

బంగా: అలాగే। మీరంతమాటన్న తరువాత ఇకనాకేంతిగుల్లేదు రేపే ఖుల్‌తోటిర్స్ పంపి, స్తకం చదువు చేయిస్తాను మళ్ళీ ముహూర్తం వస్తుందంటున్నారు, మేడంగారూ గొంతెండిపోతున్నది.

ఉష డ్రింక్స్ తెప్పిస్తా

బంగా వద్దు స్వామిగారు ఏమనుకోనంటే

స్వామి, చెప్పండి మీ మాట కాదనేదేముంది

బంగా మీ కళ్యాంరరం లేదంటే . ఏంలేదు మావాడు ఆ షెంపేస్ సినాగూడ చూడనివ్వలేదు స్వామిగారు Ok అంటే Just Shere చేద్దాం

స్వామి ఇప్పుడా।

ఉష। అబ్బా మైడియర్ ఇప్పుడెవ్వరూ రారు నోరుతెరచి రాజా గారు అడిగారు కావుండదు ఆ బాటిల్ ఇలా ఇవ్వండి

(ఉష బాటిల్ తీసుకు వెడుతుంది)

బంగా స్వామిగారూ। నిజంచెప్పొద్దూ నేనూ మీలాగే గాంధీగారి సిద్ధాంతాలంటే పడిఛస్తాను, ఆయన ఆశయాలకు కార్యరూపం ఇవ్వాలని కలలు గంటున్నాను ఏమిటో ఎప్పటికీ ఆ కలలు ఫలిస్తాయో నేనేరో మంత్రులను Influence చేసి, మీకు Chief Secretary పదవి ఇప్పించానని గొడవ ఏమిటో స్వామిగారు పెదవది దబ్బుంటటంగూడ ఇబ్బందే ఏమంటారు

స్వామి। కరెక్ట్ కరెక్ట్

(ఉష Drinks తో ప్రవేశిస్తుంది)

బంగా అదేమిటి రెండు గ్లాసులే తెచ్చారు

ఉష నాకింకా పూజ కాలేదు మీరు తీసుకోండి నేనీలోపల మీల్స్ ఏర్పాటు చూస్తా

బంగా। ఏమిటో। ఉషాదేవిగారూ, నిజం చెప్పొద్దూ మనం మనవర్తులు, పాతకాలం మనుషులం ఈ నవ నాగరికతకు సరిపోం

PK Have it

ఉష తీసుకోండి

బంగా। ఎవరూ రారుగదా। ఎందుకంటే మన తిండి మనం తిన్నా లోకానికి భయపడాలి

(స్వామి-రాజా గ్లాసులు తీసుకుని ఛీర్స్ చెప్పుకుని a Sip చేస్తుంటగా బయటనుంచి వ్యాసమూర్తి-చైతన్య ప్రవేశం)

వ్యాస సారీ మీరు ఆనందాన్ని పంచుకునే సమయంలో నేరావటం పొరపాటే, మా కాలేజీ సమస్యలతో మిమ్మల్ని ఇబ్బంది పెట్టటం

మర్యాదగారు క్షమించండి। చైతన్యా మరోసారి వస్తా
(వెళతాడు)

(క్షణం చైతన్య ఉన్న ముగ్గుర్నీ చూసి)

చైతన్య దాడి। పాపం। ఆ గాంధీగారి ఫోటో నెందుకు అవమానించటం
తీయించండి దాన్ని ఇక్కడ నుంచి
(విసురుగా వెళతాడు)

(ఉష రాజా స్వామి ఒకర్నొకరు చూసుకుంటుండగా తెర)

రెండవ రంగం

(తెర తొలగేసరికి P K. స్వామి ఫైల్స్ చూస్తుంటాడు వెంకటయ్య ప్రక్కన నిలబడి, Files అందిస్తుంటాడు
Phone మ్రోగుతుంది వెంకటయ్య అందుకుని 'హలో' అంటాడు)

వెంక సార్ మీకు ఫోన్

స్వామి ఎక్కణ్ణుంచి (file చూస్తూనే)

వెంక హలో ఎవరుసార్ మాట్లాడేది। ఆ। ఆ। పోలీస్ కమీషనర్ గారు

స్వామి। (ఫోన్ అందుకుని) Yes హలో ఏమిటి ఫైరింగా। అసలంత దూరం ఎందుకెళ్లింది I see I see నేనిప్పుడే బయలుదేరి వస్తున్నాను ఆల్ రైట్ ఎవరన్నా చచ్చిపోయ్యారా। I see (ఫోన్ పెట్టేసి) వెంకటయ్యా। డ్రైవర్ని కారుతెమ్మను (లోపలకు వెళతాడు వెంకటయ్య బయటకు వెళతాడు) (బయట నుండి బ్రహ్మానందం ఓ అట్ట, దాని నిండా కోర్కెల జాబితా వ్రాసుకు ప్రవేశిస్తాడు)

బ్రహ్మ లంచగొండితనం నశించాలి। నశించాలి లంచగొండితనం రైతులకు గిట్టుబాటుధర ఇప్పించాలి కంట్రోలు ధరలకు పంచదార, కిరసనాయిలు పంపిణీ చెయ్యాలి చెయ్యాలి (అని అరుస్తుండగా, కోటు తొడుక్కుని స్వామి, ఆయన వెనకాల ఉష ప్రవేశం)

ఉష మీరెళ్లి త్వరగా కారు పంపండి అప్పుడు పోలీసు కాల్పుల్లో, రాజాగారి మనుమ లెవరన్నా పొయ్యారటనా।

స్వామి తెలియదు వస్తా (Exit)

బ్రహ్మ। ఏమిటే బావ హడావుడిగా వెళుతున్నాడు కాల్పులెక్కడా।

ఉష। వెధవది క్షణం సుఖంలేని ఉద్యోగంరా ఆయనది। ఎక్కడో పోలీసులు కాల్పులు జరిపారుట, పరిస్థితి గందరగోళంగా వుందిట। వెళ్లారు

బ్రహ్మ। అదే, గొడవేమిటీ అని।

ఉష। రాజాగారు లేరూ

బ్రహ్మ అగాగు ఇంకా ఈరోజుల్లో రాజులూ, చక్రవర్తులూ ఎక్కడున్నారే।

ఉష। నీకోగోల। బంగార్రాజుగారని మనకు బాగా కావల్సినవారులే। ఆయన స్థలంలో గుడిసెలవాళ్లు ఇళ్లేసుకున్నారు ఈయన five star హోటల్ కట్టాలే, లేవండ్రా అంటె వాళ్లు లేవటం లేదు

బ్రహ్మ అదిగాదే ఉషా। నాకు తెలియక అడుగుతానూ। జనం కూటికీ, గుడ్డకూ, అలమటించి ఆకులు మేస్తుంటే, అప్పుడే నక్షత్రాల హోటళ్ళు దేనికీ।

ఉష। ఏడిసినట్టుంది నీ తెలివి। దేశమంతా గుడిసెలే అయితే, ఎదేశ స్థులుచూసి నవ్వుతారు అయినా దేశం అభివృద్ధి చెందేదెలా।

బ్రహ్మ: అంటే హోటళ్ల, సినిమాహాళ్ల అభివృద్ధికి చిహ్నాలా?

బ్రహ్మ ఓరేయ్! నీ శంటికన్న ప్రశ్నలకు సమాధానం చెప్పటం నావల్ల గాదు తెలిసిన వాడికన్నా చెప్పొచ్చు, తెలియని వాడికన్నా చెప్పొచ్చు అపునూ ఈ అర్థమేమిటి?

బ్రహ్మ మా కోర్కెలు

ఉష: మా అంటున్నావ్ యింతెవరేమిటి

బ్రహ్మ మా అంటే ప్రజల కోర్కెలన్నమాట ప్రజలంటే మా గ్రామీణ ప్రజల కోర్కెలు చదువుతా విను

ఉష: ఓరేయ్ నాకిప్పుడు తీరికలేదు

బ్రహ్మ ఇదేమాట మా కాళీ్దారన్నాడు మా జిల్లా కలెక్టరూ అన్నాడు. అంతేగాదె మా ఎం ఎల్ ఏ కూడ అన్నాడు అందుకే సత్యా గ్రహం చెయ్యాలని వచ్చా

ఉష: What a pity ఈరోజుల్లో ప్రతివాడికి ప్రతి చిన్న విషయానికీ ఆందోళన, సత్యాగ్రహం చెయ్యటం హాబీ అయింది అప్పరాల్ చెరకు పంచదారకూ, కిరసనాయిల్ కూ సత్యాగ్రహమా!

బ్రహ్మ: అప్పరాల్ కాదె చెల్లెలా! అలా పట్నాల్లో కొచ్చిచూడు జనం ఎలా కరువు కాటకాల్తో అలమటిస్తున్నారో కావాల్సినది దొరకక పండిన వస్తువులుకొనే నాధుడే లేడు.

ఉష: అయితే?

బ్రహ్మ: మావూరి వాళ్లంతా నన్ను పంపారు ప్రభుత్వానికి మా మొర వినిపించవయ్యా అని

ఉష: Damult మీ నాప ఉద్యోగంచేసేది పంచదార ఇప్పించేందుకు కిరసనాయిలు పోయించేందుకుగాదు Don't forget అయన చీఫ్ సెక్రటరీ!

బ్రహ్మ: అందుకే ఆయనకు చెబుదామని వచ్చా. ఏమయ్యా బావా. రాష్ట్రానికి చీఫ్ సెక్రటరీవిగదా. ప్రజల కనీస అవసరాలు తీర్చడం కష్టసుఖాలు విచారించడం నీ పనిగాదా అని.

ఉష: అది ఆయన పనిగాదు

బ్రహ్మ: మరెవరిది?

ఉష: మీరు ఓటువేసి ఎన్నుకున్న నాయకులది.

బ్రహ్మ: సరేలె. ఆయనేమంటే మంగలాదెందుకూ. మా నాయకులు వినాయకులు. ఎన్నికలప్పుడు తప్ప మళ్లీ అయిపూ అజాలా దొరకరు అదేలా వెలికి ఎవరినన్నా పట్టుకుంటె, ఆయనవల్ల ఏమీగాదూ

ఉష: సరేలె. నీకోర్కె నువ్వువదు. వస్తా చూడు ఆయన అలిసి పోయి వస్తాడు రాగానే మువ్వు కంటికిగలాగ నీ సమస్యలతో విసిగించకు. (వెడుతుంది)

బ్రహ్మ: అల్పదగొండితనం నశించాలి. ప్రజలగోడు ప్రభుత్వం వినాలి (వెంకటయ్య ప్రవేశం) మంచినీళ్ళు కావాలి.

(వెంకటయ్య క్షణం బ్రహ్మానందాన్ని విచిత్రంగా చూసి అయ్యటకు పైగ్గరో వెళ్లబోతాడు)

బ్రహ్మ: వెంకటయ్యా! మంచినీళ్లుగావాలి.

వెంక: ఏమి బాబూ! అలా చెవులు తెగిన నక్కలా అరుస్తున్నారు ఏమి సంగతి?

బ్రహ్మ: మంచినీళ్లగ్గావాలి, ఆ తర్వాత పంచదార కిరసనాయిలు కావాలి

వెంక, బాబూ! నాదో చిన్న ధరమ సందేహం అడుగేదా.

బ్రహ్మ: అడుగు

వెంక: మీరెప్పుడు అదికావాలి యిదికావాలి అని అరుస్తుంటారు అదే మన్నా అజ్బా మీకు

బ్రహ్మా: కాదు వెంకటయ్యా, పల్లెల్లో జనం ఎల్లా ప్రతిదానికీ కటకట లాడుతున్నారో ఏ శాస్త్రి గార్లకు తెలియదు. పేపర్లో వ్రాయరు. రేడియోల్లో చెప్పరు అదేం శాస్త్రిలో పంపులో నీళ్లురాకపోతే పేపర్లో ఫ్రంట్ పేజీలో వేస్తారు లారీక్రింద ఉక్కపడితే బొమ్మ వేస్తారు. పల్లెల్లో పదిమంది తిండిలేక చచ్చినా ఎవరికీ పట్టదు యిదేమి అన్యాయం అని అడిగేందుకు మనిషుండడు సర్లే కుంభిసీళ్ళట్టుకురా.

వెంక. లేను బాబూ.

బ్రహ్మా: అదేం?

వెంక. పరకుటూ రూల్ బాబూ.

బ్రహ్మా: అంటే?

వెంక అంటే ఏటని చెప్పేమి బాబూ మాబాధలు. మాకు పనులు `చెయ్యటమేగానీ మాగోడు చెప్పుకునేందుకు ఈలులేదు అన్యాయం అని అరిచేందుకు లేదు అందుకని మా స్వల్ప తరగతి వాళ్లంతా పరకు టూ రూల్ చేస్తున్నాం

బ్రహ్మా: అంటే పనులు చెయ్యరా?

వెంక ఎంతమాట చేత్తాం కానీ మావని ఎంతో అంతే అ పైన చెయ్యం అదనా పనులు అస్సలు చెయ్యం

బ్రహ్మా: బాగుంది వెంకటయ్యా. ఎవ్వరి పనులు వాళ్ళుచేస్తే ఇక లేనిదే ముంది ఏవరిపనివారు చెయ్యకపోబట్టే గదా ఈ ఆందోళనలు. సరిలే ఈ అట్టపెట్టుకో (వెంకటయ్య చేతిలో పెట్టి బ్రహ్మానందం లోపలకెడతాడు అంతలోనే బయట నుంచి హరిశ్చంద్రుడు ప్రవేశం)

హరి: ఆహా! ఆహా! వెంకటయ్యా నిన్ను చూస్తుంటే నాకు ఆనందంగా వుందయ్యా ఈనాటికి నువ్వు కళ్లుతెరచి, నీ హక్కులకోసం

పోరాడుతున్నావ్ సంతోషం ప్రపంచ ప్రజలారా ఏకంకండు మీకు పోయ్యేదేంలేదు (వెంకటయ్య అట్ట హరిశ్చంద్రుడు చేతిలో పెట్టి వెళతాడు)

(బ్రహ్మానందం ప్రవేశం)

బ్రహ్మ: ఎవరో వస్తారని, ఏదో చేస్తారనీ ఎదురుచూడకూ అన్నారెవరో కవి. (హరిశ్చంద్రుడితో) స్వామి, తమరెవరు?

హరి: నేను ప్రజాసేవకై పుట్టినవాడిని ప్రజాబంధు హరిశ్చంద్రుణ్ణి

బ్రహ్మ: ఆహా! ప్రజాసేవకై పుట్టిన ప్రజాబంధు! తమరేంచేస్తుంటారు.

హరి: బాబూ! భారతపాకిస్తాన్ మైత్రికోసం! అరబ్ ఇస్రాయిల్ మధ్య శాంతికోసం, అణ్వాయుధాల పరీక్షల రద్దుకోసం, ఇలా అంతర్జాతీయ సమస్యల పరిష్కారంకోసం అహోరాత్రాలు కృషి చేస్తుంటా!

బ్రహ్మ: ప్రజాబంధుగారూ నాకు కిరసనాయిలు, పంచదార కావాలి ఇప్పించగలరా!

హరి: బాబూ తమ పేరేమిటో

బ్రహ్మ: బ్రహ్మానందం

హరి: ఆనందంగారూ, మీరు చెప్పేవి చిన్న సమస్యలు అవి రోజూ వుండేవే! పైగా ఎన్ని ప్రభుత్వాలు మారినా, అపోజిషనోళ్ళు ప్రభుత్వంలోకి వచ్చినా, ప్రభుత్వంలోనోళ్ళు అపోజిషన్లోకి పోయినా, లేదా అట్లా, ఇట్లా, ఏట్లా వాళ్ల కలిసిపోయినా కలిసిపోవచ్చునేమోగానీ, ప్రజల సమస్యలు తీర్చలేరు కనుక నేమనవి చేశేదేమంటే అంతర్జాతీయం

బ్రహ్మ: ఇంటగెల్చి, రచ్చగెలవమన్నారుగదా!

హరి: ఎం.ఎ. మాట కలవిచ్చారు బాబూ మనది ఇల్లా చచ కాదు ఇక్కడ ఒకరు హిందీ కావాలంటారు, మరోడు నస్తేమిధా

వద్దంటారు ఒకడు ప్రత్యేక రాష్ట్రం అంటారు ఇంకొంత మంది వలానావాడి పేరు వలానా యూనివర్సిటీకి పెట్టాల్సిందే అంటారు మా కులం వెనక బడ్డది కనుక వలానావాడికి మంత్రి పదవి ఇస్తారా లేకపోతే రైళ్లు కాల్చెయ్యమంటారా అంటారు. బాబూ మనఇల్లు రొచ్చుగుంట అందుకే నేను ఒకంత జాతీయం కావాలి, సౌభ్రాతృత్వం స్నేహం అంతర్జాతీయం సుఖం బాబూ నా మాట ఒకసారికి వినండి

బ్రహ్మ: వినను ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికెగబ్రాకినట్లు మనగోడు మనం సరిగ్గా పెట్టుకోలేక, ఎవడివాడికి కంచె కట్టుకోవటరాదు అనడం తప్పు ముందర మన సమస్యల పరిష్కారం ముఖ్యం అంతేగానీ తల్లికి తద్దినం పెట్టకుండా, ముందోటు పిండం పెట్టడం అక్రమం నే సహించను

(వెంకటప్పు ప్రవేశం)

వెంక: బాబయ్యా! మీ అరుపులు కేకలు బయట వినిపిస్తుంటే అమ్మ గారింటి దాకా ఊనాము వస్తారు ఎల్లండి

బ్రహ్మ: వెళ్ళను విజయమో వీరస్వర్గమో ఇక్కడే తేలాలి।

వెంక: సరే మీ ఇష్టం। (వెళతాడు)

హరి: బాబూ! అసలు మీకొచ్చిన కష్టమేమిటి?

బ్రహ్మ: అలా అడిగావ్ బాగుంది ఈ అట్టమీద నా కోర్కెలున్నాయి చూడు

హరి: బాబూ! లిస్టు చాలావుంది అంతగొంతే తనం అతికట్టాలి యింకో గాంధీ పుట్టాల్సిందే! అవినీతిపరులైన అధికార్లను తొలగించాలి అలాచేస్తే ఎవ్వరూ మిగలరు

బ్రహ్మ: అంతేనా?

హరి. చూడు బాబూ పూర్వం బియ్యంలో రాళ్లేరేవాళ్లు ఇప్పుడు రాళ్లలో బియ్యం ఏరుకోవాలి అలాగా ఎవడూ పీరివరుడూ, అప్పుడి తేల్చడం అయ్యేవనిగాదు నిత్యావసర వస్తువులు సరఫరా చెయ్యాలి చేస్తున్నారుగదయ్యా, పూరిలో సారాయి దుకాణం పీధిలో వైనుషాపుల ద్వారా చూడండి బ్రహ్మానందంగారూ నా గొప్ప నేచెప్పుకోగూడదుగానీ! మీ సమస్య టూకీగా చెప్పండి ఈ లిస్టులో కోరికలు తీర్చడం నావల్లగాదు

బ్రహ్మ! ప్రజాబంధు హరిశ్చంద్రుడు గారూ

హరి! వింటున్నా చెప్పండి

బ్రహ్మ మా తాలూకాలో గణపతని ఓ ఆఫీసరు వున్నాడు వాడు చెయ్యని అక్రమం, చేయించని అన్యాయంలేదు, వాడి భరతం పట్టు

హరి! కహాఖాష్ బాబా ఇకచూసుకోండి నా తడాఖా, రాండి

బ్రహ్మ ఎక్కడకూ?

హరి! చూతండి బాబా! మీరు ఒంటరిగా అరిస్తే ఎవ్వరూ వినరు కనరు పూాక్కానరు కనుక నే మనుషుల నేర్పాటుచేస్తా వర్తకల వాళ్లను పిలుస్తా మహజర్లు పెట్టిస్తా ఆకలి సత్యాగ్రహాలు దర్నాలూ జరిపిస్తా రాండి నావెంట

బ్రహ్మ! పద (ఇద్దరూ వెడుతుండగా సిద్ధాంతి ప్రవేశం) ఒంటి బ్రాహ్మడు ఎదురొచ్చాడయ్యా.

సిద్ధా బాబా! మీరు వెళ్ళు కార్యము జయమగును వెళ్లిరండు

హరి! యింకా ఈరోజుల్లోగూడ పెన్నులు ఎదురొస్తే పనులుకావడమూ కాకపోవడమూ అంటూవుందా అప్పట్లు బాస్మెవడూ కానిది వదు యిదో అంతర్జాతీయం ఇంతకు మీరు

బ్రహ్మ నేను కాళ్ళాపోరివి, క్రోధిపెట్టని, గ్రుడ్లు గ్రింటాను ప్రద

(ఇద్దరూ వెళతారు క్షణం సిద్ధాంతి నిలబడి వుండగా ఉషా దేవి ప్రవేశం)

ఉష। వెంకటయ్యా! అరె సిద్ధాంతిగారూ కూర్చోండి నిలబడే వున్నారేం। వెంకటయ్యా, (వెళ్ళి Phone dial చేస్తుంది.' ఫోన్ Engage శబ్దం రావటంతో మళ్ళీ dial చేస్తుండగా)

వెంక ఏమ్మా పిలిదారా।

ఉష కాంతారావు లేరు రాగానే నాకు చెప్పు హలో। హలో।.. ఎవరూ మాట్లాడేది? పద్మారాణి లేదా. హుటంగా ఆహా। బాగా గౌరవగావుందా। జనం రాశ్లేస్తున్నారా? సరె। పద్మారాణి రాగానే చెప్పు (ఫోన్ పెట్టేస్తుంది) ఏమిటో సిద్ధాంతిగారూ రోజులు బాగోలేవు

సిద్ధా। సత్యము పలికితిరి

ఉష। లేకపోతే చూడండి పోలీసు కాల్పులకు నిరసనగా కాలేజి కుర్రాళ్ల ఊరేగింపుగా బయల్దేరి షాపులు మూసెయిస్తున్నారట బస్సుల మీద రాళ్లేస్తున్నారుట ఏమిటో లన్నీ ఈ కుర్రకారుకే గావాలి। అదేమి నిలబడే వున్నారు కూర్చోండి

సిద్ధా। మనస్సు గతి తప్పియున్నది తల్లి

ఉష అరె ఏమైంది వంట్లో బాగుందా।

సిద్ధా। ఆ పరమేశ్వరుని అనుగ్రహమువల్ల నా దేహస్థితికి ఏంతెర్తు లోపములేదు కాని మనస్సే రోగగ్రస్తమైనది

ఉష, చెప్పండి నేచేయగలిగిందేమైనా వుంటే తప్పక చేస్తాను

సిద్ధా। తల్లి మా పెద్దల్లుడు అతి యోగ్యుడు దైవచింతన, మిక్కిలి పాపభీతియున్నా గలవాడు అతనియందు ద్వేషభావ మూగలిగిన కొందరు ధూర్తులు, లంచగొండియని, నెపము మోపి, మహాజర్లుపంపి, ఉద్యోగము లాగివేయుటకు ప్రయత్నించు చున్నారని మా కొమార్తె వ్రాసినది,

ఉష అరెరె! అలాగా!

సిద్ధా మా కొమార్తెకు అధిక సంతానమువల్ల అనారోగ్యము కలిగినది ఆ రోగ నిదానము నిమిత్తము మా అల్లుడు ఋణము గ్రహించెనట అదిగో అది ఋణముగాదు లంచము అని గిట్టనివారు గోలచేయుచున్నారట నిన్న రాజుకొని పెనుమంటగా మారి ఆ కుటుంబము నాశనము గాకమునుపే తమరు అనుగ్రహించవలె! తా సహాయముచేసిన, తమ గోత్ర నామములు చెప్పుకుని త్రికాలములయందు యింటిలో దీపము పెట్టుకొనియెద

ఉష అలాగే

సిద్ధా మా అల్లుని నామధేయము గణపతి ఉప తహశీల్దారు,

ఉష మీకొచ్చిన భయమేమీ లేదు వెళ్లరండి

సిద్ధా దాహార్తికి పంచామృతము ఇచ్చినట్లున్నది తమ మాట తల్లీ మా కుమార్తె ఉత్తరము వచ్చిన నాటినుండి

కూరలు నోటికిన్ రుచులు గూడుట తప్పెను, దుంప కూరలుం

గారములొరె తియ్యకును, గుఱ్ఱని తేనెలు చేదులయ్యె గల

గా కమె తిత్తమంతయును, గంటికి నిద్రవహించవయ్యె!"

తమరు అనుగ్రహించవలె!

ఉష: సిద్ధాంతిగారూ! మీరింతగా చెప్పాలిటండి, తప్పక సహాయం చేస్తా

(బయటనుండి హరేరాం, లింగాద్రాజు ప్రవేశం)

సిద్ధా: ఏమి నా భాగ్యము! సూర్యచంద్రులు ఒకేసారి ప్రత్యక్షమైనారు దయచేయండి

లింగా: ఉషాదేవిగారూ మీరొచ్చేటానికి టైంలేదు ఈ వాయిదా మీద మీరు సంతకం చేయాలి!

కృష్ణ: ఏమిటది?

హరి: మేదం క్రిష్ణస్వామి అనుగ్రహం. రాజాగారు ఐదెకరాల పొలం, ఆదేస్థలం మా ఆశ్రమానికి వ్రాసి ఇచ్చారు

సిద్ధా: రాజాగారు కరుణాసముద్రులు వారికి అనుగ్రహం కలిగాలేగాని హారాలు, అగ్రహారాలు కుడిఎడను అన్న భేదం లేకుండా ఇవ్వగలరు

కృష్ణ మీకు తెలియదా. మీ స్థలంలోవున్న గుడిసెలు తీసెయ్యాలని ప్రయత్నిస్తుంటగా, గొడవజరిగి పోలీసులు కాల్పులుజరిపారట.

రంగా: నిజమా. ఏమండీ హరేరాంగారూ, మీకేమన్నా తెలుసా

హరె తెలేవారు మీరు నేను నిన్నటినుంచే తిరుగుతున్నాంగదండీ.

రంగా అదమ్మా సంగతి.

కృష్ణ హోటల్ కట్టే ప్లాన్ ఏమైంది.

రంగా అనుకున్నాను మొదట కానీ

హరె క్రిష్ణస్వామికి వారిపై అనుగ్రహం కలిగింది అంతే అర్ధరాత్రి వరిగెత్తుకు వచ్చారు వచ్చి హోటల్ దేనికి, ఎవరికోసం అయినా ఈ ఆడంబరాలు మనలాంటి బీదదేశానికి అనవసరం కావాల్సింది ప్రజలకు శాంతి, ఆధ్యాత్మిక చింతన అన్నారు

సిద్ధా ఆహా రాజాగారిది దొడ్డమనసు అందరూ నా చిన్న పొట్టకు శ్రీరామ రక్ష అనుకునే ఈకలికాలంలో, వారికి ఇంతటి ఉదాత్త మైన ఆలోచనకలగటం గొప్ప సంగతి రాజాగారి లాంటి వారుండ బట్టే, ఈ దేశం యింకా ఇలా ప్రతికి బట్ట కట్టగలుగు తున్నది

రాజా సిద్ధాంతిగారూ, ఏమిటో పెద్దవారు, పండితులు తమరూ ఆకాశానికి ఎత్తుతుంటె, నాకు సిగ్గుగా వుంది నేనెంత పిపీలి కాది చరాచర జీవకోటితో నా ఉనికెంత, ఏమిటో,

హరి: అమ్మా, తమరు అనుగ్రహిస్తే, ఈ స్థలం ఆశ్రమానికి తథులు, పడుతుంది మా కళ్ళముందే మహామందిరం వెలుస్తుంది కృష్ణ ధ్యానం, నామ సంకీర్తనంతో ఈ నగరం పావనమవుతుంది

సిద్ధా: ఆమె దయా స్వరూపిణి మంచిపనికి ఆమెప్పుడూ అగ్రస్థానము తోనే వుందురు

హరి: సంతకం చేయండి రేపే రిజిస్ట్రేషను చేయిస్తాం

ఉష: ఏం గొడవ రాదంటారా

హరి: గొడవా! దేవుడి కార్యం కాదనే ధైర్యం ఎవరి కుంటుంది, అందేమటుకు జనం వూరుకుంటారా?

సిద్ధా: అమ్మా ఈ జనం గొర్రెలాంటి వారు ఏరంగు పులిమితే ఆరంగుతోనే వుంటారు అందుకనే ఇన్ని వాదములు, మతములు, సమాజములు ఈ పుణ్యభూమిలో

బంగా: ఉషాదేవిగారూ నా మీద తమకు నమ్మకముంటే సంతకం చేయండి లేకూ బలవంతం ఏం లేదు,

హరి: మీరు మా సంస్థ పోషకాధ్యక్షులు,

బంగా: ఆ సంగతి ఆమెకు తెలియకనా! తెలుసు కానీ భర్త గారు ఏమంటారో అని! హరికాంగారూ వేగమనిండాగా, ఆమె స్వామిగారికి ఇచ్చింది ఏంచెయ్యటం, వాళ్ళిద్దరికీ అంత అన్యోన్య దాంపత్యం

సిద్ధా: స్వామి గారు సాధుస్వభావులు మీదు మిక్కిలి మేనరాలి ఇంటిది, ఏరుపనంటే వారుకాదనరు

బంగా: నాకు తెలియకా! అప్పుడూ సిద్ధాంతిగారూ స్వామిగారికి మేనరాలు మరి ఉషాదేవిగారికో

సిద్ధా: కరా టకం అనగా పటుపటత్ పటిస విహువరు

బంగా హరేరాంగారూ సిద్ధాంతిగారు అలా వుంటారు గానీ వారి విద్వత్తు అబ్బో చెప్పటం నావల్లగాదు అవునూ - కృష్ణ మందిరంలో నిత్యపూజలకు సిద్ధాంతిగారిని ఉండమని అడగండి వారి నిత్య ఖర్చుకు అయ్యేదబ్బు వేనిచ్చుకుంటాను

సిద్ధా। అంతా భగవదనుగ్రహం

బంగా। ఇన్నాళ్ల సిద్ధాంతిగారికి నేనేమీ చెయ్యలేక పొయ్యాను ఇదో అవకాశం నాకు ఏమంటారు హరేరాంగారు

హరె అవశ్యం వారు అంగీకరిస్తే లేనిదేముంది

సిద్ధా ఎంతమాట రాజాగారు యిదిచెయ్యి అని ఆజ్ఞాపించిన చాలునుట నాకు శక్యమే

హరె, అమ్మా మీదే ఆలశ్యం

బంగా। హరేరాంగారూ ఆమెను ఆలోచించుకోనీయండి మరోగంటలో ఇటువచ్చేటప్పుడు కాగితాలు తీసుకొద్దాం లేవండి

ఉష రాజాగారూ కూర్చోండి। కొంచెం డ్రింక్స్ తెప్పిస్తాను

బంగా। తప్పదంటే అలాగే కానివ్వండి అవును సిద్ధాంతిగారూ త్రికాల జ్ఞులనంటారు నిజమేనా।

సిద్ధా। అంటే తను అంతర్యం తెలవియ్యండి।

రాజా। సిద్ధాంతిగారూ నాకు లేనిదేముంది, మీదయవల్ల భగవంతుడు అన్నీ ఇచ్చాడు. పోతే ఉషాదేవిగారిలాంటి సంస్కారవంతు లతో వియ్యమందాలని కోరిక ఇది అత్యాశకాదుకదు

సిదా ఎంతమాట మీరు లక్ష్మీపుత్రులు, ఉషాదేవిగారు సరస్వతీ ప్రసన్నులు ఉభయులు వియ్యమందటం, ఆహా ఏమి దైవ సంకల్పం

రాజా మీరామాత్రం ధైర్యం ఇస్తేచాలు। ఇంతకాలం ఆలోచిస్తున్నాను మనసులో మాటచెబితే ఎవరన్నా నవ్వుతారేమోనని ఇమ్మయ్య ఇన్నాళ్లూ గడచిపోయింది

హరి ఉషాదేవిగారేం మాట్లాడటం లేదు

ఉష అబ్బె, అనేందుకేముంది వారితో వియ్యమందటం గొప్ప అదృష్టం ఎందుకంటె, మాకు హోదాతప్ప మరేముంది చెప్పండి, ఆయన రిటైరైతే అదీవుండదు

రాజు అమ్మమ్మ ఉషాదేవిగారూ, నాకు డబ్బుంది సంపాయించాను కానీ ఏం లాభం నాడబ్బు చూసి నాకు గౌరవమేగానీ మరి పెకలాగారే

సిద్ధా నిజం అందుకే శతకకారుడు ఏమన్నాడు

విద్య నిగూఢమగు విత్తము రూపము, పూరుషాళికిన్
విద్యయశస్సుభోగకరి, విద్యగురుండు విదేశబంధుడున్
విద్య విశిష్టదైవతము, విద్యకు సాటిధనంబు లేదిలన్
విద్యనృపాల పూజితము, విద్యనెఱుంగని వాడు మర్త్యుడే।

రాజు సిద్ధాంతిగారు మహాయోగ్యంగా శలవిచ్చారు ఇక మేమంగారికి ఆలశ్యం

ఉష నాదేం లేదండీ రాజుగారూ మావారైతన్నదంతా ఆలోచనం వారి ఆలోచనలు వేరు ఒకరు చెబితే వినేరకంగాదు।

హరి। అమ్మో మీ అబ్బాయేగాదు లోకమంతా అలాగేవుంది ఎవరో అన్నట్లు నూనూగుమీసాలప్పుడు కమ్యూనిష్టు, పెళ్లయి పిల్లలు సంసారంలో దిగినప్పుడు సోషలిష్టు, రిటైరయ్యాక సనాతనిష్టు అని

సిద్ధా। చాలా చక్కగా శలవిచ్చారు అన్ని నదులూ సముద్రంలో కలిసినట్లు ఈ జీవులంతా భగవంతుని చేరాల్సినవాళ్లే ఏదో నాటికి।

రాజు మరి హరేరాంగారూ వెళ్దాంపదండి

హరి। నంత - ము।

రాజు: అప్పో మీకు లోకజ్ఞానం అస్సలు లేదండీ వారు చూస్తాం అంటే చేస్తాం అనే కానియ్యండి ఉషాదేవిగారూ ఇవ్వండి కాగితాలు

(ఉషాదేవి కాగితాలు తీసుకు సంతకం పెడుతుండగా PK స్వామి ప్రవేశం ఆ వెనుక వెంకటయ్య)

ఉష హలో డియర్ ఏమిటి సంగతులు

స్వామి (అందర్నీ కలియచూసి) రాజాగారూ మీరు చేసిన పనేమీ బాగోలేదు

రాజు రాగానే నిష్ఠూరమేస్తున్నారు సంగతి చెప్పరుండా!
(వెంకటయ్య బయటకు వెళతాడు)

స్వామి: మీ స్థలంలో గుడిసెలు బుల్డోజర్లుపెట్టి కూలగొట్టారు జనం ఎదురు తిరిగారు పోలీసు కాల్పుల్లో నలుగురు మరణించారు

హరి హరి! హరీ!

స్వామి ప్రభుత్వం ఈ కాల్పులగురించి న్యాయవిచారణ జరిపించాలని నిర్ణయించింది

ఉష అంటె, స్థలం రాజాగారిది గదా అందులోంచి అక్రమంగా దారులను తొలగించడం నేరమా

స్వామి రాజాగారూ ఆ స్థలం మీదా! అలాఅని ఋజువులున్నాయా

రాజు అలాఅని నిలదీస్తే ఏంచెప్పేది నేను డబ్బిచ్చే కొన్నాను

ఉష: దస్తావేజులు లేవా!

రాజు ఉండాలి! అది కనబడటంలేదు

స్వామి: మీదివ్వలేదా మీరువదలండి

రాజు నామీద నమ్మకంలేదా తమకు

స్వామి: నమ్మకం వుంచే ఏ లాభం। అయినా మీరు తొందరపడ్డారు కాలేజి కుర్రాళ్ల రంగంలోకి దిగారు ఇహ మీ ఇష్టం

రాజా: మీరు చక్రం అడ్డంవెయ్యాలి

సిద్ధా: వారు కరుణాసముద్రులు వారు తప్పక అనుకుంటారు

రాజా: మరి మళ్లీ వచ్చి తమదర్శనం చేసుకుంటాను

స్వామి: రాకండి

ఉష: ఆదేం।

స్వామి: నేను రిటైరవ్వాలని వుంది

ఉష: అంటే సరిగా చెప్పండి

రాజా। చెప్పండి స్వామిగారూ నావల్ల, నా స్నేహంవల్ల తమకు, తమ పదవికి, ప్రతిష్ఠకూ భంగం కలిగేలా వుందా

స్వామి: కలగొచ్చు।

రాజా: చెప్పుతో మొహానగొట్టారు చాలాథాంక్స్। వస్తా

ఉష। ఆగండి రాజాగారు ఏమండి ఆయన ఎన్నెంతో సహాయం చేశారండి

సిద్ధా। వియ్యమందాలనిన్నీ సంకల్పించారు

ఉష: మీ మనసులో మాట చెప్పండి

స్వామి: ఉషా। నన్ను disturb చేయకు,

రాజా। అవసరం తీరాక అల్లుడు లంజకొడుకయ్యాడట। ధన్యవ్యా హరేరాం।

ఉష। రాజాగారూ, ఆయన ఏదో చిరాకులో వున్నారు అన్నీ నేను సర్దేస్తాను మీరు వెళ్లండి

రాజా: మీరు తప్పుకుంటే వస్తాను అంతే. (హరేరాం, రాజా వెళతాడు)

స్వామి: ఉషా! కాఫీ కావాలి!

(ఉష లోపలకు వెళుతూ ఆగి)

ఉష: మీకు ఆవేశంలో ఆలోచన వుండదు ప్రాధపాముని తలమీద కొట్టారు (వెళుతుంది)

స్వామి: సిద్ధాంతిగారూ! పదవవుంది చూశారూ ముళ్ల కిరీటం లాంటిది చూసేవాళ్లకు హోదా అధికారం పటాటోపం మాత్రమే కనుపిస్తాయి కానీ పీటన్ని తివెనుక ఉన్న బాధ, మనస్సును వంచించకుని బ్రతకటం తెలియదు.

సిద్ధా: నిజం బాబూ! మా అల్లుడు ఉప తహశీల్దారుడు. మహాయోగ్యుడున్నూ, దైవభక్తి పెద్దలయెడ భక్తిప్రపత్తులు గలవాడున్నూ అయినవేమి రాగరికపు కొలువు, ముళ్లకంచెమీద అంగవస్త్రి ముపలి అయినది తమరు అనుగ్రహించవలె!

స్వామి: ఏమైంది! గట్టిగా కొరికాడా!

సిద్ధా: అవే మహాంత్ర్లు పెట్టినారు స్వామిగారూ

స్వామి: చూడండి సిద్ధాంతిగారూ, ఉద్యోగంలో నీతి నిజాయితీగా వుండాలండి చేతనదగ్గర్నుంచీ అవుతావుతుమని మేకలు మిత్తలు సంపాయించాలనీ ఉద్యోగం పాతలవు అన్న భ్రమతో గడ్డి కొరికితే సాక్షి నేనేంచెయ్యలేను

సిద్ధా: అయ్యా! తమ ఆశ్రితులను అమ్మగారు అంతాచెప్పి తయారు తల్పారు

స్వామి: చీఫ్ సెక్రటరీని నేనంటి అపీతగారు మొగారు ముంతమోసినా, వగప హాశాలా తిరగాలన్నా, ఆతవాళ్ల కత్తించుకోగూడదు.

(అప్పటికే ఉష వచ్చింది కాఫీతో)

సిద్ధా: తమరి వాలకము చూచిన మా అల్లుని ఉద్యోగమునకు మంగళ హారతి పాడినట్లే ఉన్నారు

ఉష: సిద్ధాంతిగారూ తమరు వెళ్లండి

సిద్ధా: అమ్మా, త్వమేవశరణం, కాదంటారూ ప్రాయోపవేశమేగతి,
(వెళతాడు స్వామి కాఫీ త్రాగుతుంటాడు)

ఉష: మిస్టర్ ఏ కే స్వామి

స్వామి: ప్రొసీడ్

ఉష: ఓ యువకుడున్నాడు యం ఏ యూనివర్సిటీ ఫస్టుగా ప్యాసయ్యాడు అయితే ఏం లాభం? డబ్బులేదు హోదావున్న వారి అండలేదు బలాదూరుగా తిరుగుతుంటే రావుబహద్దర్ కనకయ్యగారు చూచి జాలిపడి కనికరించి తనకూతుర్నిచ్చి, ఆమెతోపాటు IAS ఉద్యోగం వేయించారు

స్వామి: ఏమిటి నువ్వుచెప్పేది?

ఉష: మీ ఆటోబయోగ్రఫీ

స్వామి: ఇప్పుడు దేనికి?

ఉష: కొండముదిరి ఊసరవెల్లి అవుతున్నది నిచ్చెన సాయంతో మేడ పైభాగానికొచ్చి నిచ్చెనని తన్నుతున్న మూర్ఖుడి కథ చెబుతున్నాను

స్వామి: Stop it Don't be silly

ఉష: Dear మీకు కోపంగూడ వస్తుందే, అంటే మీకింకా పౌరుషం గూడ వస్తున్నదే

స్వామి: ఉషా (దగ్గరగా అంటాడు)

ఉష: అరుపు ఓటమికి చిహ్నం మిస్టర్ స్వామి గుర్తుంచుకోండి ఈ పదవీ, పలుకుబడి తమ స్వంతంకావు "ఈ మెట్టు చేరటానికి

తమరు ఎందరి కాళ్ళ పట్టుకుని, ఉచ్చనీరాలు మరది పైకొచ్చారు అర్ధాంగిసేవలోవుంటూ, కాళ్ళ పిసకటం మంచిదిగాదు అటువంటి అప్పటాల్ weaker sex అని నన్ను చులకనగా చూస్ అధికారం చలాయిస్తే, మీ చరిత్ర సీరియల్‌గా వ్రాస్తా ప్రతి గొప్పవాడి వెనుక, ఓ గొప్ప ఆడది వుంటుందని మరువకండి

స్వామి అంటే ఎంగిలికూడు తిని ఇంతవాడి నయ్యాననా నీ నమ్మకం

ఉష Yes exactly మీకంటే యోగ్యులూ అర్హతలున్నవాళ్ళు చాలా మంది వున్నారు వాళ్ళందర్నీ త్రోసిరాజని ఈ పదవి మిమ్మల్నే ఎందుకు వరించిందో తెలుసా

స్వామి నువ్వే చెప్పు

ఉష। మీరు గొర్రెల పైనాడికి తలవంచుతారు గంగిరెద్దులా

స్వామి నువ్వు చాలా డామేజింగ్‌గా మాట్లాడుతున్నావ్!

ఉష। నా అహానికి దెబ్బతగిలితే, నా ఉనికికి ముప్పు కలుగుతుంటే, నేనూరుకోను ఎదటివాడు కట్టుకున్న భర్తయినాసరే, కడుపున పుట్టిన బిడ్డయినాసరే understand

స్వామి। అయితే నేనేం చెయ్యాలి?

ఉష। మీరేమీ చెయ్యక్కర్లేదు నేచెప్పినట్లు నడుచుకోండి

స్వామి నడుచుకోకపోతే!

ఉష Dear! నడుచుకు తీరాలి! నాకు కొన్ని ఆకాంక్షలు ఆశయాలున్నాయి అవి నాకళ్ళముందే కాలి భస్మమై పోతుంటే చూడలేను

స్వామి కానీ ఉషా! ఇన్నాళ్ళ నా కెరియర్ గురించి ఆలోచించు భర్తృత్వం, మమకారం నా పదవీబాధ్యతలకు అడ్డువచ్చి నన్ను లొంగదీసుకుంటే

ఉష। ఏమీకాదు। నీతలను చూసి, ఎంతమాపులను చూసి తెరలకండి, ప్రపంచం ధర్మంమీద నడవటం లేదు డబ్బు। అదుంటారి దాన్ని ఎలాగైనా పొందినవాడిదే అధికారం తీవ్వుర్ టీ.త్ర మూను

స్వామి Ok నీ ఇష్టం। కానీ ఉషా। ఏనాటైనా నీ ఆశలు, ఆకాంక్షలు, ఆలోచనలు నిన్ను వంచిస్తే, అనాడు నన్ను నిందించకు। తాళి కట్టిన భార్యనైనా సంతోష పెట్టాలని నిర్ణయించుకున్నాను అంతే। (డ్రాయర్ లోంచి ఓ ప్లాను కాగితం తీసి) రామరాజ్యం గురించి కలలుకన్న మహాత్మా।

నన్ను క్షమించు నేను అశక్తుడిని అసహాయుడను (తల వంచుకుని కళ్లతుడుచుకుని) ప్లాను చించబోతుండగా చైతన్య ప్రవేశం వస్తూనే తండ్రిచేతిలో ప్లాను లాక్కుంటాడు)

చైత డాడీ। ఏమిటి మీరు చేస్తున్నది। ఎన్నోఏళ్లుగా కంటుగని, కల లకు కార్యరూపం ఇవ్వాలని రామరాజ్య స్థాపనకు పునాదులు వేసి, ఆ పునాదులపై శాంతి, సౌభ్రాతృత్వం, సర్వమానవ సంక్షేమమనే అంతస్తులు నిర్మించాలన్న ఆశలకు నీళ్లు వదులు కుంటున్నారా

స్వామి అవును చైతన్యా

చైత। ఎందుకని

స్వామి ఎంటుకో మనస్సు కీడు శంకిస్తున్నది అసహాయత నన్ను లొంగ దీస్తుంటున్నది

చైత అందుకని-అనలు పథకాన్నే నామరూపాలు లేకుండా చేస్తారా,

స్వామి అవును చైతన్యా విలువలు మారుతున్నాయి జీవన విధానమూ మారుతున్నది ఇకదీనిని గురించి ఆలోచించే నాథుడు ఎవ్వరూ మిగలరు

చైత। దాడీ అభివృద్ధి తమతోనే అంతరించి పోతుందని రాజోద్యో గిరాలు అనాగరికంగా బ్రతుకుతాయన్న నైరాశ్యం వదులు కోండి. ఈ గానికి ఆర పూపి నాన్నా ఆ ఆశలోంచే రేపటి సూర్యుడు ఉదయిస్తాడు మానవాళికి మరో మహాత్ముడు వస్తాడు అన్న ఆకాంక్షతో బ్రతకండి

స్వామి। అలాగే (వెడతాడు ఇంతవరకూ రికామీగావున్న ఉష)

ఉష చైతనా,

చైత ఏమ్మా

ఉష నాతో మాటివ్వగలవా?

చైత అడుగమ్మా

ఉష। అడిగాక కాదంటే కూడదిక అంటే నిరాకరించలేను నాకు ముందు మాటివ్వు

చైత సుందరి కాళ్ళకు బంధాలు వేసి వరిగే శ్రమంటావా చెప్పమ్మా నీవంటే నాకు గౌరవం నాకు వ్యక్తిత్వ మొచ్చింది దానికి భంగంకాకుండా ఏం చెయ్యమన్నా చేస్తా।

ఉష రాజాగారి కూతుర్ని పెళ్లి చేసుకోవాలి।

చైత I hate money

ఉష అది లేంది బ్రతుకలేవు

చైత। నీ త్రపు మమ్మీ జీవితం అంటే, కార్లు మేడలు ఎయిర్ కండిషన్డ్ భవంతులు, సంపెంగ సువాసనలుగాదు నా దృష్టిలో ఇవన్నీ రంగులవలలు కలలు ఋనిషిగా బ్రతికేందుకు ఇవన్నీ అడ్డుగోడలు నాకొద్దు ఇవన్నీ

ఉష। నాక్కావాలి।

చైత। అందుకు నేను నిదనాన్ని కాలేను స్వచ్ఛమైనగాలి, శ్వేద బిందువులు చిగురుటాకులు, చిన్నారి పాపల సస్వరాలు,

ఆర్ద్రత, మానవత, మనిషి మనిషి మధ్య అంతస్తులు, అడ్డు గోడలు లేని సమాజం నేకోరుకునేది అక్కడ కులాలు, మతాలు, దోపిడీ, దౌర్జన్యం, ఆకలి, ఆక్రందనాలు ఇవి వుండవమ్మా

ఉష: ఓ మైడియర్ చైతన్యా, నువ్వు మత్తులో వున్నావు ప్లీజ్, నన్ను అన్యాయం చెయ్యకు

చైత: లేదమ్మా రోగగ్రస్తమైన సమాజంలో మనమూ అవిటివాళ్లమైనాము మన ధర్మాన్ని జాతి జీవన సత్యాన్ని వదులుకుని పయనిస్తున్నాము ఆశీర్వదించమ్మా, నేనాశించిన నవ సమాజ సృష్టికి, నన్ను దీవించి పంపమ్మా

ఉష: (ఆవేశం వస్తుంది ఊగిపోతుంది చైతన్య చొక్కా పుచ్చుకుని ఆ చెంపా ఈ చెంపా వాయించేసి) నో-నో నేను ఓడిపోను ఓడిపోలేను (అని ఏడుస్తుండగా లోపల్నుంచి స్వామి ప్రవేశం)

స్వామి: ఉషా! ఏడుపు ఓటమికి చిహ్నం

ఉష: ఏమండీ!

స్వామి: అవును ఉషా నువ్వేడుస్తున్నావంటే నాకు నమ్మ శక్యంగా వటం లేదు అయినా ఇప్పుడేమైందని ఏడవటం Be brave

ఉష: లేదండి నాకళ్లముందే ఆశాసౌధాలు రాలిభస్మమై పోతున్నా యన్న భ్రమకలుగుతోంది ఇది నేను భరించలేను ప్లీజ్! మీరైనా వాడికి చెప్పండి రాజాగారితో వియ్యమందితే వాడి బ్రతుకుబాగు పడుతుందండీ చెప్పండి

చైత: అమ్మా వివాహమంటే రెండు జీవాల శారీరక సంబంధంగాదు దమ్ముల్లో విభిన్నదృక్పధాల స్త్రీ పురుషుల సంయోగపరిస్తే మిగిలేది నిరాశ నిస్పృహ! అవునాడాడీ!

స్వామి: యూ ప్రొసీడ్

భైర కన్యావరయితే రూపం,
మాతా విత్తమ్, పితాశ్రుతం
కాని అది అనాగరిక ధర్మం మమ్మీ
ఈనాడు కావాల్సింది,
అనుకూలం విమలాంగీమ్
కులజామ్, కుశలాం సుశీల సంపన్నాం
పంచలకారామ్ ధర్మేత్,
పురుషః పుణ్యదయావల్లభే-
మనసా వాచాకర్మణా స్త్రీ పురుషుల సంయోగమే వివాహం
అలాంటిదే నే వాంఛిస్తున్నా (వెళ్లబోతాడు)

ఉష అగు ఏమండి వారేమంటారు

స్వామి (చిన్నగానవ్వి) ఉషా లోకంలో ప్రతితల్లి సంపద కోరుతుంది వధువు వరుని రూపం వాంఛిస్తుంది తండ్రి కీర్తి కోరతాడు కాని కావల్సింది పలికుల ఇంటపుట్టి, శీల సంపదకలిగి, అనుకూల వతియ్యయుండి, సదా భర్త హితః ప్రాణంగా మెలిగేది అర్ధాంగి అలాంటి స్త్రీ భార్యగా కావాలని వాడి అంతర్యం

ఉష అంటె, అలాంటి వాళ్లు రాజుగారి కూతురు అలాంటిది కాదా!

భైర అలా అని నే అనలేదే

స్వామి! మిస్టర్ భైరవ్యా సర్వే గుణాః కాంచన మాశ్రయంతి, రాజుగారితో వియ్యమందాలని మీ అమ్మ నిశ్చయించుకుంది

భైర మీరు అలాఅని నిశ్చయించుకున్నారా

ఉష అవునని చెప్పండి

భైర చెప్పు డాడీ!

స్వామి మైడియర్ భైరవ్యా! ఉద్యోగంలో చేరినప్పుడు నాచేతిలో పదవుంది అధికారముంది నవసమాజ నిర్మాణం చెయ్యాలన్న

నిజాయితీవుంది కానీ కాలంగడిచేకొద్దీ నే గ్రహించిందేమిటో తెలుసా? నేను నిస్సహాయుడనని, భయం, బెదిరింపులు, తెర వెనుక బాగోతాలు, రాజకీయ వత్తిడులు, ఎలాగోలా అధికారపు అంచులకు చేరి ప్రయోజకుడు అనిపించుకోవాలన్న కోరిక ఇవన్నీ మానవత్వాన్ని నామరూపాలు లేకుండా చేశాయి నేను ప్రస్తుతం కీలుబొమ్మను-క్షమించు

(కర్చీఫ్‌తో కళ్లనీళ్లు తుడుచుకుంటాడు అప్పుడే వ్యాసమూర్తి ప్రవేశము- పరిస్థితి చూస్తాడు)

స్వామి వ్యాసమూర్తిగారు, నామనస్సేం బాగోలేదు- క్షమించండి మరో సారిరండి (వెడతాడు-వ్యాసమూర్తి తలపంకించి చైతన్య దగ్గరిగా వచ్చి)

వ్యాస చైతన్యా! Be brave, రేపుకీడే. ధైర్యంగావుండు (వెడతాడు)

(తెర)

మూడవ రంగం

(రంగాలంకరణలో పెద్ద మార్పేమీ వుండదు బైటనుంది ఊరేగింపుగా వస్తున్న జనం కేకలు, నినాదాలు వినపడుతుంటాయి పి కె స్వామి కుర్చీలో కూర్చుని చేతిలో ప్లాను పట్టుకుని చూస్తు వుంటాడు. వెంకటయ్య హడావుడిగా వస్తాడు)

వెంక! సార్! బైట వేలమంది జనం ఊరేగింపుగా వచ్చారు సార్

స్వామి పోలీసులున్నారుగా!

వెంక! ఉన్నారుసార్ కానీ సార్ జనం ఉద్రేకం చూస్తుంటే వాళ్లంతా ఉప్పెనగావచ్చి, ఈ బంగళానే పీకి పందిరి వేసేలావున్నారుసార్

స్వామి! జనం ఆవేశం రాటాప మంటలాంటిది నీకో కథ చెప్పేదా?

వెంక ఇప్పుడాసార్, బయట,

స్వామి: తయువడకు పోలీసులూ మనుషులే. జనాన్ని చూస్తే పోలీసులు కొరతయమో వీళ్లను చూసిన వాళ్లకూ అంతేభయం కథనికు,

అనగా అనగా ఓ రాజ్యం కనుక దానికో రాజు. భోగాలతో, విలాసాలతో రాజ్యపాలన వదిలేశాడు మంత్రులు, సామంతులు, పతిమంతులు, దాదాలు, ధనపరులు, శక్తిపరులు దేశాన్ని దోచుకుంటున్నారు లంచగొండితనం, కామం రోపేడీలు, అక్రమాలు పెచ్చు పెరిగాయి ప్రజలు తిరగబడ్డారు విప్లవకారులు రాజాని వదశిక్షద్రష్టుని చెయ్యాలని, ప్రజల ఆగ్రహానికి భాష్యం పోశారు లక్షలాది మానవులు రాజప్రాసాదానికి వచ్చారు ఎండిన కళ్లతో, మండే గుండెలతో.

వెంక: ఆ తర్వాత ఏమైంది సార్ ఆ రాజుగారు

స్వామి: అంతఃపురంనుంచి, భార్యలతో, వాళ్ళ బిడ్డలతో, మంత్రులతో, మంత్రులతో, వందిమాగధులతో తరలి వెళ్లారు, ఎక్కడకూ? రాజప్రాసాదం పైదకు

జనం గొంతెలు నినాదాలు మరణారు, రాజుగారిని చూశారు, సంతోషంలో రాజుగారు ప్రజలు పడుతున్న కష్టాలు ఏకరువు పెట్టారు, తమక్రింది అధికారుల దురాగతాలను వల్లించారు జనం చప్పట్లుకొట్టారు ఆ తర్వాత రాజుగారు, మహాజనులారా మీరంతా మీమీ గ్రామాలకెళ్లండి నే హామీ ఇస్తున్నాను వర్షాలు కురుస్తాయి పంటలూ పండుతాయి దేశం సుభిక్షంగా వుంటుంది, అన్నారు జనం హర్షధ్వానాలు చేశారు విప్లవకారులను వితిలించుకుని ఇళ్లకెళ్లారు

వెంక: సార్. నిజంగానే వానలుపడి, పంటలు పండాయా సార్.

స్వామి: ఆ.

వెంక: ఎఱంగాన్నానార్. రాజుగారు చెప్పినట్లే జరిగిందా సార్,

స్వామి: వెర్రి వెంకటయ్యా రాజుగారు కురవమంటే వానలు కురవలేదు కాలాన్నిబట్టి వానలు కురిశాయి ఎన్నోఏళ్ల కరువు కాటకం తర్వాత పంట పండింది నీలాంటి వెర్రిజనం అంతా రాజుగారి చలువే అనుకున్నారు చూడు బయటకువెళ్లి పోలీస్ కమీష నరుతో ఆ ఊరేగింపు నాయకులలో ముఖ్యుల్ని లోపలకు పంపమను- వెళ్లు

(వెంకటయ్య వెళతాడు బయటనుండి కేకలు, ఈలలు, నినాదాలు వినపడుతుంటాయి.)

లంచగొండితనం - నిర్మూలించాలి

నిత్యావసరవస్తువులు - చవకగా సరఫరా చెయ్యాలి

నిరుద్యోగులకు భృతి ఇవ్వాలి

కాగితపు డిగ్రీలు - వద్దువద్దు-

(పి కె స్వామి నినాదాలు విని నవ్వు కుంటుంటాడు ఉషాదేవి బయటనుండి హడావుడిగా వస్తుంది)

స్వామి: ఎక్కడో మీటింగుందని బయలు దేరితివిగా

ఉష: బంగళాముందంతా జనం కారుపోయ్యే వీలులేదు అయినా మైడియర్ ఈ జనమేమిటి ఇలా మరీ బరి తెగిందారు, ఆ బయట వున్న జనం చొక్కాల్లేవు, కొందరికి చెప్పుల్లేవు. సల్లగా అప్పుల్ప ఈ అలగాజనం మరీ పేట్రేగి పోతున్నారు

స్వామి: కరెక్ట్! కానీ ఉషా! వాళ్ల సాత్వికులు అందుకే స్వాతంత్ర్యం వచ్చిన తరావ ఆశగా చూస్తున్నారు, వదాయిపాలన పోయింది వరమాన్నం వద్దన జరుగుతుందని- కానీ ఏంలాభం? రైతు, కూలీ అవుతున్నాడు, కూలీ ముష్టాడవుతున్నాడు

ఉష: అంటే ఏమిటి ప్రశ్నేది? ఇన్నాళ్లల్లో ప్రగతే సాధించలేదామనం!

స్వామి: అయ్యో! ఎందుకు సాధించలేదు స్వాతంత్ర్యం రాకముందు పాతిఅవు ఆ ... ను ఒక్కడే దోచుకునేవాడు ఇప్పుడో

యధాశక్తి మనలను మనమే కాచుకుంటున్నాం సర్లే నువ్వు లోపలకువెళ్లు

(ఉష వెదురుండగానే బయటనుండి హరిశ్చంద్రుడు- ఆ వెనుక బ్రహ్మానందం వస్తారు ఇద్దరి ముఖాన కుంకుమ బొట్లు, మెళ్లో దండలూ వుంటాయి వాళ్ల వెనుక వెంకటయ్య వస్తాడు స్వామి లేచి ఇద్దరకూ నమస్కరించి)

స్వామి రాండి! రాండి! కూర్చోండి — వెంకటయ్యా అందరకూ డ్రింక్స్ తీసుకురా!

హరి వీల్లేదు మా సమస్యలు పరిష్కారమయ్యేదాకా మంచినీళ్లు ముట్టుకోం!

బ్రహ్మ: ఆగాలే ముందు చర్చలు ఆ తర్వాత పానీయాలు.

స్వామి: ప్రభుత్వం మీ సమస్యలను సానుభూతితో పరిష్కరించాలన్న కృతనిశ్చయంతో వున్నది పౌర-హరిశ్చంద్రుడు గారూ మీరు రాజకీయాల్లో తలపండిన వారు, ఎన్నో యుద్ధములలో ఆరితేరిన రాష్ట్రనాయకులు మీరూ రాకరాక వచ్చారు, కనీసం నా ఆతిధ్యం తీసుకోకపోతే, నా మనస్సెలాగో వుంటుంది,

హరి: తప్పదా,

స్వామి తప్పదు వెంకటయ్యా అమ్మగారిని డ్రింక్స్ తీసుకురమ్మను.
(వెంకటయ్య వెళతాడు)

హరి వీరు బ్రహ్మానందంగారని గ్రామీణ ప్రజల ప్రతినిధి

స్వామి వారు నాకు తెలియక పోవడమేమిటి? మీకు తెలియదేమో మా బావగారు

బ్రహ్మ ఇదిగో రిప్రెజెంటేటివ్‌గారూ- మస్కారం, నేనిక్కడకు వచ్చింది మర్యాదలు పొం… , విందులు అందుకోటానికిగాదు అయినా

ఇప్పుడు చుట్టరికాలు, బంధుత్వాలు అనవసరం ప్రజా-ప్రభుత్వం అంతే

స్వామి అలాగే మీ సమస్యలు ఏమిటో వివరిస్తూ ఏమన్నా మహజర్లు తెచ్చారా?

బ్రహ్మ ఇదివరకు పంపాం।

స్వామి పంపారు అవి ప్రభుత్వానికి అందాయి మీరు ప్రస్తుతం తెచ్చారా। ఏమండీ హరిశ్చంద్రుడుగారూ!

హరి। తేలేదండి బ్రహ్మానందగారూ పోనీ ఓ నకలు మనవాళ్ల దగ్గరుందేమో తెస్తా।

స్వామి వద్దు సమయాన రాయకారణం। మీరొచ్చారు దాలు అయినా వెనుకబడిన తరగతుల అభివృద్ధికి, వాళ్ల సమస్యలను పరిశీలించి సూచన లిచ్చేందుకు ప్రభుత్వం ఓ కమిటీ వెయ్యాలని నిశ్చయించింది అందుకు మిమ్మల్ని అధ్యక్షులుగా వెయ్యాలని మీ అంగీకారంకోసం ఉత్తరం వ్రాశాం చేరిందా!

హరి। లేదండి

స్వామి గాలి హరిశ్చంద్రుడు మీరేగదా ఆ మర్చిపోయానండి గాలి ప్రజానంద గారూ, మీ అడ్రస్ మావాళ్లకు తెలియలేదండి గాబట్టి మీరెళ్లేప్పుడు మీ అడ్రసివ్వండి ఏం?

హరి। అలాగే సార్

బ్రహ్మ ఈ హరిశ్చంద్రులోనేనా మా గురించి, మేంవచ్చిన పనిగురించి మాట్లాడేదేమైనా వుందా।

స్వామి బ్రహ్మానందంగారూ అల తొందరపడితే ఎలాగండి ఏమండి హరిశ్చంద్రుడుగారూ

బ్రహ్మ అయ్యా పిల్లికి చెలగాటం ఎలుక్కు ప్రాణసంకటం అనీ మా బాధలు మీకు తెలియవండి

స్వామి: తెలియదు మీరు రాత్రిమంతా ఉద్యమంలేపి, నిద్రపోతున్న ప్రతిభావాన్ని మేల్కొలిపారు గదా!

(ఉషాదేవి ట్రేలో డ్రింక్స్ తీసుకువస్తుంది)

స్వామి: తీసుకోండి

(బ్రహ్మానందం తప్ప మిగతా వాళ్లు తీసుకుంటారు)

ఉష: తీసుకో తమ్ముడూ

బ్రహ్మా: ఏం డిప్యూటీ సెక్రటరీగారూ! చర్చలు జరిగేప్పుడు మీ కుటుంబ సభ్యులంతా వుండాలా?

స్వామి: ఆ! ఉషా! Please లోపలకెళ్లు

ఉష: మా తమ్ముడు మొండి కాకిమీద ఉన్నాడే

బ్రహ్మా: కేవలం నీ తమ్ముడి హోదాలో రాలేదు నా స్వంత లాభం కోసమూ రాలేదు

(ఉష విచిత్రంగా చూసి కళ్లు చికిలించి బుజాలెగరేసి వెళుతుంది)

స్వామి: బ్రహ్మానందంగారూ ప్లీజ్ నాకోసం తీసుకోండి

వాసు: తీసుకోండి

బ్రహ్మా: ఎక్సైట్మెంట్లో ఆయన మంచినీళ్లకు అలవాటుపడి పోతున్నారు ఇక్కడేమో ఎయిర్‌కండిషన్ గదులూ, కూల్‌డ్రింక్స్ సేవిస్తూను

స్వామి: ఆల్‌రైట్ నిరాడంబర జీవితమంటే నాకు చాలా యిష్టం బ్రహ్మానందంగారూ కానీ ఈ హోదాలో అవన్నీ కుదరవు

బ్రహ్మా: అంతేగండీ! ఆఫీసర్ వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంఘాధ్యక్షునికి కారు, ఫోనూ ఫ్యానూ వుంటాయా

స్వామి తలెవారే క్యాబినెట్ హోదా అండీ బాబూ, ఎంతోమంది శాసన సభ్యులను గాదని పెద్దాయన మిమ్ము ఎన్నిక చేశారు అసలు ఆయనకు మీరంటే చాలా గురండీ

హరి అవునుసార్ అసలు ఆయన వచ్చాకేగదండి ఎన్నో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు జరుగుతున్నాయి సార్ అఖిల భారత వెనుకబడిన మహాసభలు జరిపి, పెద్దాయన్ను ప్రారంభోత్సవానికి పిలుస్తా

స్వామి వెరిగుడ్

హరి। అసలు నన్నడిగితేసార్ వెనుకబడిన తరగతుల మహాసభలు, ప్రతిదేశంలోను ఏర్పాటు చేసి దీన్ని మహా ఉద్యమంగా ఏర్పాటు చెయ్యాలి సార్

బ్రహ్మ (ఇంతవరకూ అసహనంగా కూర్చున్న వాడల్లా) హరిశ్చంద్రుడు గారూ మనం వచ్చిన పని మరచి, మీరేవేవో మాట్లాడుతున్నారు హాస్యంతి విషయాలు మాట్లాడు కోదలిస్తే నేవెళతాను

స్వామి। బ్రహ్మానందంగారూ, గాంధీగారు శాంతమే ప్రధానం అన్నారు ప్రజల సమస్యల గురించి మాట్లాడేటప్పుడు ఆవేశం పనికిరాదు ఏమండీ,

హరి అంతేసార్—అయినా బ్రహ్మానందంగారూ వారు పెద్దవారు ఏదోచెబుతున్నారు మీరూ తొందర పడితే ఎలా।

బ్రహ్మ నేను తొందర పడ్డానా। లేదు ప్రజాబంధుగారూ। మోస పోయ్యాను అంతె సరె కానివ్వండి

స్వామి ఆల్ రైట్ పెద్దాయన అనగా మన ప్రియ తమ నాయకులు, అన్ని అధికారాలు నాకిచ్చి, మాతో సంప్రదింపులు జరుప మన్నారు,

హరి: ముఖ్యమంత్రికి జై

స్వామి: పోతే, సమస్యలు పరిష్కరించు కోవాలంటే శాంతియుత వాతావరణం వుండాలి ఆవేశాల్లో నిర్ణయం తీసుకోగూడదు ఎందుకంటే, మీకు తెలుసు ప్రపంచంలో అశాంతికి మూలకారణం అగ్రరాజ్యాలు అభివృద్ధి చెందుతున్న మనలాంటి దేశాలు ఉత్పత్తులను భరించలేవు పోతే మువ్వన్నెల ప్రణాళికా కాలంలో పూరికో బావి ఇంటికో దీపం, మనిషికో ఉద్యోగం, కుటుంబానికో ఆవు లేదా గెదె లేదా కోడిపుంజు ఇవ్వాలని నిర్దేశించారు

హరి: శభాష్

స్వామి: రోడ్ల నిర్మాణానికి మూడు పాయింట్ అయిదు ఆరోగ్యానికి ఏడు పాయింట్ ఏడు, గృహావసతికి జీరోపాయింట్ ఏడు ఒకటి ఏడు, విద్యకు తొమ్మిది పాయింట్ల కోట్లు కేటాయించాలని ప్రభుత్వం కృత నిశ్చయంతోవుంది వీటన్నిటినీ పరిశీలించేందుకు క్యాబినెట్ సబ్ కమిటి ఏర్పాటు చేశారు.

హరి: స్వామిగారు మన ప్రభుత్వం, ప్రజల సమస్యలపట్ల ఇంత ఉదారంగా వున్నందుకు నాకెంతో మహదానందంగావుంది. ఏం బ్రహ్మానందం

బ్రహ్మ: వారుచెబుతున్నారు వినూ

హరి: అలాగే సార్ కానివ్వండి

స్వామి: గాంధీగారు కలలుకన్న రామరాజ్యం, అంతా కాగితాలమీద రాసిపెట్టాం అమలు పరచటమే అలక్ష్యం అందుకు ముఖ్యంగా ప్రజల తోడ్పాటు అవసరం మీరు ఉద్యమాలు, ఆందోళనలు విరమిస్తే

హరి: సార్ అఖిలపక్ష ఆందోళన కమిటీ చైర్మన్‌గా, ఆందోళన తక్షణం విరమిస్తున్నాను అంతేగాదు ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాను ఏం బ్రహ్మానందం

బ్రహ్మ (మాట్లాడడు)

స్వామి మీ ఉద్యమానికి ముఖ్యులెవరో, వారు నమ్మి విరమిస్తున్నట్లు ఆందోళనకు స్వస్తి చెప్పి, ప్రభుత్వంవారు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల విజయానికి తోడ్పడాలని పిలుపునిచ్చి నట్లుసంతకం చేయండి

హరి నేను ఎవరెడి ఇవ్వండి, (కలం తీసుకుని . . లో వ్రేలికి సిరా రాసుకుని (వ్రేలిముద్రవేసి) మీ యిష్టం ఆ పైన ఏంరాసుకున్నా సరే ఇప్పుడేవెళ్లి, బయట జనానికి, పత్రికలవారికీ ప్రకటన ఇస్తా రా బ్రహ్మం

బ్రహ్మ (లేచి చాలా సీరియస్‌గా పోబోయి ఆగి హరిశ్చంద్రుడి మొహాన తుపుక్కునవూసి) ఛీ! కుక్కవని తెలియక నీతోక పట్టుకున్నా

హరి. నేను కుక్కనా!

బ్రహ్మ! కుక్కకు విశ్వాసముంది నీకో? ప్రభుత్వం పారేసిన పదవనె ఎముకకు ఆశపడి ప్రజా ఉద్యమానికి నీళ్లధారపోశావు ఛీ! చూస్తా ఈ ఉద్యమం ఎలా ఆగుతుందో చూస్తా (వెళతాడు)

హరి! అప్పెప్పు! పిల్లవు రాజకీయం తెలియదండీ మోటు మనుషులు పట్టిందేపట్టు! సార్ వస్తా! నా కాగితం

స్వామి! రేపు! (హరిశ్చంద్రుడు వెళతాడు ఆతను వెళ్లాక స్వామి చిన్నగా నవ్వుకుంటాడు ఫోన్ ఎత్తి డయల్‌చేసి ఎవరికో ఏదో చెబుతుండగా బయట "నాదాలు ఆర్లు" స్వామి ఫోన్‌లో చెప్పేది వినపడదు)

ఉష (ప్రవేశం) కంగ్రాట్స్!

స్వామి దేనికి

ఉష: ఇద్దరు నాయకులమధ్య విభేదాలు సృష్టించి ఉద్యమం నడ్డివిరగ్గొట్టారు మంచిపని చేశారు పెదవ నక్షత్రకాయ బ్రహ్మానందం పోటుదూశారా। పెద్దప్రజానాయకుడిలా ఆ మాటలు మందిగా స్తే చేశారు

స్వామి: ఉషా। నే చేసినపనికి నిజంగానే హర్షిస్తున్నావా।

ఉష: అవునండి ఇప్పుడు నిజంగా చీఫ్ సెక్రటరీలా ప్రవర్తించారు Be Brave। ఇలాగే, సంఘవిద్రోహుల ఆటకట్టించి శాంతి నెలకొల్పండి

స్వామి: అలాగే చూడు నేవెళ్లి రెస్ట్ తీసుకొంటాను సిద్ధాంతిగారొస్తే చెప్పు వాళ్ల అల్లుడు గణపతిని ఉద్యోగంలోంచి తీసేసారని చెప్పు (మెరుపులా వెళ్లిపోతారు లోపలకు ఉష statue అయి నిలబడిపోతుంది తేరుకుని లోపలకు వెళ్లబోతుండగా బయటనుంచి హరేరాం ప్రవేశం)

హరి: మేడంగారు ఇక్కడే వున్నారే। చూడమ్మా మీ అల్లుడుగారి వరుస ఏంబాగోలేదు మీమొహంచూసి వూరుకోవల్సి వస్తున్నది

ఉష: ఏం జరిగిందండి- రాండి కూర్చోండి।

హరి: నే పార్టీటాపికి రాలేదు హెచ్చరించి పోదామని వచ్చాను

ఉష: అసలేం జరిగిందో చెప్పండి!

హరి: మీ అబ్బాయి ఓ గుంపునేసుకొని వచ్చి, మా కృష్ణమందిరం ముందు పికెటింగ్ జరిపాడు అంతేగాదు దేశదేశాలనుంచి వచ్చిన మా సభ్యులను అవమానపరచి దేశంనుంచి వెళ్లిపొమ్మని బెదిరించాడు మా వాళ్లందరినీ భయభ్రాంతులను చేశాడు ఏమ్మా! భక్తికోసం ముక్తికోసం, కన్నవాళ్లను, మాతృభూమిని ఆస్తిపాస్తుల్ని వదులుకుని వచ్చినవాళ్లు దేశద్రోహులా।

ఉష: హరేరాంగారూ, ఈకాలం కుర్రాళ్లకు ముందేదో వెనకేదో తెలియదు [illegible] సంస్కృతి తెలియదు వెర్రి ఆవేశం అంతే!

హరే। మేడంగారూ। ఆవేశం కాదమ్మా యిది దీనివెనుక నాస్తికులు, విప్లవకారులూ (కమ్యూనిస్టులూ) వున్నారు అక్కడలో బాగమే యిది దీన్ని అరికట్టకపోతే ముందుముందు దేశానికేగాదు ఈ జాతికే ప్రమాదం ఆ ప్రమాదం రాకుండా చూసుకోవడం ఎలాగో నాకు తెలుసు కాకపోతే మీకు చెప్పడం నా విధి చెప్పాను ఆ తర్వాత మీ యిష్టం।

(అంతకుముందే చైతన్య వచ్చివున్నాడు పోబోతూ హరేరాం చైతన్యను చూశాడు)

చైత। హరేరాంగారూ। మీరు చెప్పదల్చుకున్న దేదో నాకే చెప్పండి

ఉష చైతన్యా।

చైత। మమ్మీ ఆయిన నేరారోపణ చేస్తున్నది నామీద, అందుకు సమాధానం, సంజాయిషీ చెప్పుకోవాల్సిన బాధ్యత నాది

ఉష। నో। హరేరాం అంటే నాకు గౌరవం ఆయన్ని అవమానించటం నేను సహించను

చైత। నేను నీ కొడుకును నన్ను నిర్దోషిగా చూడటం నీ బాధ్యతగదా।

హరే। నేవెళ్లొస్తానమ్మా

చైత। ఆగండి, హరేరాంగారూ। నేను నాస్తికుణ్ణిగాదు విప్లవకారుణ్ణి (కమ్యూనిస్టుని) అంతకన్నాగాదు నావల్ల ఈ దేశానికి, ఈ జాతికి కలిగే హానేమిటో చెప్పండి

హరే। తప్పదా।

చైత మీరు పిరికివాళ్లు, పలాయన వాదానికి దాసులూ కాకపోతే చెప్పండి

హరే। సరే అయితే మీరు దేవుడున్నాడని నమ్ముతారా।

చైత। వున్నాడు అయితే నే [illegible] మ్మే దేవుడు పాలరాతి మందిరాల్లోనూ, అస్పృశ్యులు, [illegible] రాలే [illegible], రాగూడదనిగోట మాత్రం

రేఖ. ఈ దేశంలోని కోటానుకోట్ల మానవుల్లో వున్నాడు తల్లి, తండ్రి, గురువు వీళ్లే నా దైవాలు నాకు మానవుడే మాధవుడు

హరి ఈ పిడివాదానికి మూలం,

చైత మెటీరియలి (కమ్యూని)జం మాతంగాదు మానవతావాదం అంటె కడుపునిండినవాడికి దేవుడుకావాలి కండబలిసినవాడికి కాముకత్వం కావాలి అంతేగానీ దేవుడనే మత్తుమందూ ఖర్మనే అవకాశవాదమూ నేను అంగీకరించను

హరి విన్నారా! విన్నారా! యింతకంటె నాస్తికత్వం ఏముంది? చెప్పండమ్మా అంటె మేమంతా కడుపునించి, దేవుడిని స్మరిస్తున్నామా!

చైత అవును సోమరిగా తిరిగేందుకూ, మానవ బలహీనతలపై సొమ్ముచేసుకునేందుకే మీకు దేవుడు అవసరం లేకపోతే ఈ నామసంకీర్తనలు, ఉత్సవాలూ, ఊరేగింపులూ దేనికి? ప్రచారం మతం మార్పిడి ఇవన్నీ బూర్జువా రాజకీయాలు I hate it

హరి కుర్ర వెధవలతో నేమాట్లాడను

చైత నే మాట్లాడతాను,

ఉష చైతన్యా- I say you get out

చైత వెళతానమ్మా వెళదామనే నా ఆలోచన కాకపోతే ఏదారంట వెళితె గమ్యంచేరతానో తెలియటం లేదు (బయటకు పోతుం డగా లోపల్నుంచి స్వామి ప్రవేశం)

స్వామి ఏమైంది?

ఉష తమ సుపుత్రుడు —ఎలా చెప్పాలో తెలియటంలేదు కానీ హిరిలా చూసు పూపుకునే వాడు (నక్సలైట్ గా,) వేగ బాండ్ (గానో పున్నాడు Yes-That is Certain

స్వామి ఓ-వైరస్య, నేనగలేను : I Like him వాడిని చూస్తుంటె నా చిన్నప్పటి రోజులు గుర్తుకొస్తాయి నెమో అంతె, కాకపోతే వాడు తప్పుగలుగుతున్నాడు బయటకు

హరి అంటె తమరు

స్వామి। నో, నో। నేనెవర్నీ సమర్థించదలం లేదు ప్రధాన కార్యదర్శిని— అంటె అన్నిటినీ చూడటం వరకె నా పని।—Leave it—అ చెప్పండి హరేలాంగారూ।

హరి। ఏం చెప్పమంటారుసార్। ఆ ధ్యానానికి, మానుంచరానికి రక్షా లేకుండా పోయింది

శిష। అప్పుడండీ ఎంతో చెప్పుతున్న, ఇది కాదు దారి అని తెలుసు కుని కర్మభూమికి వచ్చిన వాళ్లని రావద్దటం మానుకుంటి

స్వామి కరెక్ట్-పూర్వం గోపుల్నీ, బ్రాహ్మణులనీ కాపాడటం రాజ ధర్మం అలాగే నేడు కూడ భక్తులు జరగాలి ఉత్సవాలు, నైవేద్యాలూ యధావిధంగా జరగాలి జరుపు తాము

హరి చాలు తమ లాంటి వారు ధర్మ రక్షణ చేస్తూవుంటే అంతకన్నా కావల్సిందేముంది అలగే రాజాగారు దానమిచ్చిన స్థలం మాకు దఖలు పరిస్తే-

శిష అప్పుడండీ నారాయణాంలో, ఆ మందిర నిర్మాణం పూర్తయితే చాలు।

హరి అవును తమ పుణ్యాల రట్టుకొండి మీ దంపతులను మా ఖర్చు మీద వరల్డ్ టూర్‌కు పంపుతాం।

స్వామి Sure Sure। రానీ అసలాస్థలం రాజుగారిదేనా అన్న, తేల లేదు

హరి మీరు తేల్చాలి। రాజాగారు అబద్ధమాడరు

ఉష। కరెక్ట్। అయ కా అవసరంగూడలేదు అయినా మీరు మరీరూల్ మైండెడ్‌గా వుండగూడదు అయినా రూల్ అంటే ఏమిటి। సవరించుటకు వీలైనదీ అనేగా। ఏమంటారు

స్వామి కరెక్ట్। అయితే మా దంపతుల ప్రపంచయాత్ర

హరి। నే ఏర్పాటు చేస్తాను ప్రపంచం అంతా తిరిగొద్దురుగాని।

ఉష ఆహా। నా చిరకాలవాంఛితం నెరవేరుతున్నదన్న మాట।

స్వామి। ఆల్‌రైట్ మీరు నిశ్చింతగావుండండి Dear ఉషా। మా యిద్దరికీ డింక్స్ తేరాదూ

ఉష ఇప్పుడే। నాకివ్వాళ ఎంతో సంతోషంగావుంది (వెళుతుంది)
(బయటనుంచి బంగార్రాజు-సిద్ధాంతి ప్రవేశం)

స్వామి రా.డి। రా డి। ఉషా (కేకేసి) ఉండండి మీకు డ్రింక్స్ తెమ్మని చెప్తాను (లోపలకు వెళతాడు)

హరి రాజుగారూ। స్వామిగారు ఒప్పుకున్నారు

రాజు దేనికి

హరి అదే। తమరు మా సమాజానికి దానంచేసిన స్థలం దఖలు పరచటానికి

రాజు నాకు తెలుసు

హరి మీకు ముందే తెలుసా। ఎలా।

రాజు। మళ్ళీ ఎక్కడా అనబోకండి-పెద్దాయినతో చెప్పేను పదవిలో వుండాలని వుంటే నా జోలికి రాకు। అని

హరి అయ్య బాబోయ్। నిజంగా అలాగే అన్నారా।

రాజు అహా। ఎవడు పదవి కావాలనుకున్నా, పదికాలాలపాటు బ్రతకాలన్నా, బంగార్రాజు దర్శని చూపు కావాలండీ

(స్వామి ప్రవేశం)

స్వామి: రాజాగారు చాలావంగా వున్నారు

రాజా: అబ్బెబ్బె! మన సిద్ధాంతిగారు మీతో మాట్లాడదామని వచ్చారు

స్వామి: పాపం! వారికేం సహాయం చెయ్యలేక పోయాను. అందుకు బాధగావుంది

సిద్ధా: తమరు తలచుకున్న కానిదేమున్నది

స్వామి: సిద్ధాంతి గారూ! వెనకటికి మీలాంటివాడే ఓ రాజాగార్ని, మీ మాటగాదు యింతపొడవు కత్తి నడుముకు పెట్టుకున్నావ్ గడ్డంగీయలేవా అన్నట్లు! అలాగే పేరుకు పదవి పెద్దదేగానీ నా వెనుక వ్రాయించేది, నడిపేది! నడిపించేది వేరేవాళ్లు

రాజా: స్వామిగారు విసురుతున్న రాయి నామీదకాదుగదా

స్వామి: అయ్యబాబోయ్! అంతధైర్యమేనాకు పదవి కాలాలనుకుంటే, పదికాలాలపాటు బ్రతకాలంటే, తమరి అనుగ్రహం కావాలంటి.

రాజా: జోక్ చేస్తున్నారు

సిద్ధా: అయ్యా! మీరంతా అన్నిటా పెద్దవారు మీరు అనుగ్రహించవలె! మా అల్లుని ఉద్యోగము నిలుపవలె!

(ఉషాదేవి డ్రింక్స్‌తో ప్రవేశం)

స్వామి: తీసుకోండి!

(సిద్ధాంతి తప్ప అందరూ తీసుకుంటారు)

సిద్ధా: తల్లీ- తమరు మా అల్లుని ఉద్యోగము ఇప్పింతుమని మాట ఇచ్చితిరి దానిని నిలబెట్టు కొనవలె! లేదా నేను ప్రాయోప వేశము చేయుదు

స్వామి: ఉషా! ఏమిటి స్యూటిసెమ్సి-

ఉష: సిద్ధాంతిగారు మనకు ఆప్తులంట.

స్వామి అయితే? ప్రాయోపవేశాలు, ధర్నాలు చేసే నిరాహారదీక్షలాచేస్తే సమలంపుతాయా? ఆ కాలం ఎప్పుడో పోయింది నేను పేదవాణ్ని సహిస్తానుగానీ అంతగొంతుకనం అస్సలు సహించను. ఏమంటారు రాజాగారు

రాజా: ఎగదీస్తే బ్రహ్మహత్య దిగదీస్తే గోహత్య-

సిద్ధా అయ్యా! బంగారురాజాగారు, తమరు మాటలతోటి రాసేయకండి. నాకుపకారముచేయ నదుద్దేశ్యముతోనేగదా ఇచ్చటకు వచ్చినది అసత్యమాడకూడదు

రాజా అవుననుకోండి కానీ స్వామిగారు నసేమిటా అంటున్నారుగదా!

ఉష ఏమండీ! పెదవాడు! పైగా బ్రాహ్మడు కనికరించండి పైగా మీరెందరికో ఉపకారం చేస్తారు గదా!

స్వామి! నో! నో! పేదవాడు నీతిగా వుండాలి లేకపోతే పేదవాడెలా అవుతాడు ఇకపోతే బ్రాహ్మడంటావ్! నాకు వాళ్లంటే గౌరవం లేదు why అంటావ్ వీళ్లగదా ఈ దేశాన్ని నాశనం చేసింది

రాజా ఎలాగంటారు?

స్వామి నా గొంతెండి పోతున్నది టీర్పు (సిప్ చేసి) వేదాలు వీళ్లబాబు సొమ్ములాగా రాచేసుకున్నారు వాళ్లకోధర్మం-ఇతరులకోధర్మం ఏర్పరిచారు తాము, తనమాట వినే రాజులు, ధనమున్న భూస్వాములు, వ్యాపారస్తులూ అగ్రకులాలని నిర్ణయించి ఈ జాతినివిరదీశారు కనుక మైటియర్ ఉషా ఏరకంగా చూసినా సిద్ధాంతికి సహాయంచేయటానికి అస్కారంలేదు మిస్టర్ రాజా గారూ సిద్ధాంతిగార్ని వెళ్లమనండి

రాజా సిద్ధాంతిగారూ తమరు వెళ్లిరండి తమసంగతి తీరిగ్గా ఆలోచిద్దాం!

సిద్ధా! ఆలోచించండి! బాగాఆలోచించండి ఈ పేదబ్రాహ్మణుని ఏరీతిగా సమాధి చేయుట యుక్తమో ఆలోచించండి కానీ ఒక్క ఎన్నపము

పితృదత్తమగు నాస్తి హతమయ్యె నాయందు
ఆయనిచ్చిన కార్య మాగిపోయె
నా తండ్రి చేసిన నానామహాపుణ్య
కర్మలిగటి గంగ కలిసిపోయె
మిగిలినది యొక్కటే నాకు మేరువంత
బరువు నా గుండెలో మధ్యభాగమందు

ఆహాహిరయ (వెరకాడు)

రాజా। బ్రాహ్మడు నిజంగా ఏడుస్తున్నాడండీ స్వామిగారూ

హరి। అవును। స్వామిగారెందుకో పట్టుదలగా వున్నారు

ఉష। పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం వేశారు

స్వామి। చెప్తాను రాగండి టీ త్రాగాక నే చెప్పింది విన్నాక అప్పటికీ మీకింకా అన్యాయం అనిపిస్తే చెప్పండి అక్షరాలా ఓ డిప్యూటీ కాలెక్టార్ ఉద్యోగం పీకటం, ఉంతదం పెద్ద కష్టమేంగాదు- త్రాగండి

(అందరూ డ్రింక్స్ సిప్ చేస్తారు)

స్వామి। రాజాగారూ। ముంకేళ్ల తోడేళ్లను చంపటం మీకు తెలుసా?

రాజా। నో ఏమండీ హరేరాంగారూ

హరి। నేచదివింది ఇంగ్లీషుమీడియం లో

రాజా। నేను ఎక్కడా చదవలేదు

స్వామి। ప్లైవ్- ఉషా। నీకేమన్నా గుర్తుకొస్తున్నదా?

ఉష। లేదు

స్వామి। ఆల్ రైట్ అది మీ తప్పుగాదు మనం త్రాగుతున్న డ్రింక్ తప్పుగాదూ

పోనీ, మీలో ఎవరన్నా, భారత స్వాతంత్ర్య సమరంతో పాల్గొన్నారా?

మూర్తి। అవును. Independence movement అప్పుడు నే పాల్గొంటూ వున్నా.

స్వామి। మరి మీరో రాజుగారూ

రాజు నేను నేను

స్వామి। ఒకే మీరు ఎరగ్సలేని మనుషులు అనుకుంటాం। చూడవలసినది మరి బ్రిటిష్ సింహాన్ని గడగడ లాడించింది ఎవరు.

మూర్తి। హిట్లర్

స్వామి నో- రాజుగారూ।

రాజు అబ్బా। నాకు తెలియదండీ,"

ఉష డియర్। ఏమిటి ఇది। చెప్పేదేదో మీరే చెప్పండి।

స్వామి। ఆల్ రైట్। రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్యాన్ని, ఆ సింహాన్ని దేశంనుంచి పారద్రోలింది ప్రజలు। చదువు సంస్కారం, నాగరికత, ఆధునిక విజ్ఞానంలేని ప్రజలు స్వాతంత్ర్య పిపాసతో వెల్లువలా, ఉప్పెనలాగా లేచి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని మొండెత్తింది ఆ ప్రజలలో కొందరు అహింసకు ప్రతీకలు

ఉష। స్వాతంత్ర్యం తెచ్చింది మహాత్ముడన్నారు మీరే ఇప్పుడు మరిచ్చారే హి .

స్వామి। అవును మహాత్ముడే। ప్రజలను చైతన్యవంతులనుచేసి, కుల మత, వర్గ, వర్ణ విభేదాలను పారద్రోలి, సుసంఘటితంగా ప్రజా వెల్లువను నడిపించాడు

రాజు అవును ఇవన్నీ ఎందుకు చెబుతున్నారూ.

స్వామి। నేను మరో మహాత్ముడు రావాలి నిద్రాణస్థితిలోవున్న ఈ జన సమూహాన్ని మేల్కొలిపి, నవభారత నిర్మాణానికి నడుంకట్టాలి. ఆ రోజు కోసమే చూస్తున్నాను

హరి: అలాగా వస్తుందంటారా!

స్వామి: రాదని ఏ ధర్మశమా!

రాజా: ఆ మహాత్ముడు పుట్టేదాకా ఈ దేశానికి మోక్షంలేదా!

స్వామి: లేదు,

ఉష: పోనీ ఎప్పుడు పుడతాడో, అదీ చెప్పండి

స్వామి: అన్యాయం, అక్రమం పెచ్చుపెరగాలి, రాజనుపీతి రాజ్యమేలాలి, మనుగడ దుర్భరం కావాలి మానవత్వం నశించాలి సర్వప్రాణికోటి ఆవేశంతో ఆవేదనతో, మంచి గుండెలతో మహాత్ముని రాకకై ఆశగా, ఎదురుచూడాలి భూమి నెర్రెలు బారి, వడగాడ్పులు వీచాకనేగదా వర్షం వచ్చేది

ఉష: మీరు చెప్పేదానికి నిశాంతిగారి అబ్బాయి ఉద్యోగానికి సంబంధం ఏమిటో. నాకేం బోధపడటం లేదు ఏం రాజాగారూ!

రాజా: అవునవును

స్వామి: గీతలో చెప్పినట్లు ధర్మానికి నష్టంకలిగితే అంటే పెద్దలన్నట్లు శ్రీ మహావిష్ణువుతో జన్మిస్తాడని మోక్షం పొందటం అంటే, మానవులనెన్నో విపత్తుల నుండి విష్ణుసన్నిధానం చేరటం ఉత్తమం ఆశే సాపాటన రాజాగారి అబ్బాయి ఉద్యోగం ఇవ్వకపోతే దానికి ఆది నేరరాజనీతి సిద్ధాంతిలారక అంటేనికదా దానినబట్టు అన్యాయం జరగాలి ఇదిలోకరీతి సామాన్యులకు ఆగ్రహం కలిగితేనే జనసామాన్యం తెలుసుకునేది

ఉష: బోర్. ఏ సిద్ధాంతాలలో మా మూడ్ చెడగొట్టకాదు స్టాపిట్ ఇంకేమన్నా చెప్పండి కరణాగా

హరి: మరిమేం కలవు తీసుకుంటాం

రాజా: మీరు నా స్థలం విషయంలో నిర్ణయం తీసుకోండి త్వరగా

స్వామి: తప్పకుండా

(హరేరాం బంగారురాజు బయటకు పోబోతుంటే బయట నుంచి బ్రహ్మానందం బెదరిన జుత్తు, చిరిగిన గుడ్డలు, పిచ్చి చూపులతో ప్రవేశం, ఆవెనుక, వెంకటయ్య-భైరవస్వ)

వెంక: నేను ఆపినా ఆగకుండా వచ్చాడయ్యా!

బ్రహ్మా: ఇదే మంచి దొరవేరమూ- సుజనులార! ఇక్కడ పదవులు-పెదవులు, వేలం వేయబడును! రాండి కొనుక్కోండి, ఇక్కో సీటు కావాలంటే కేజీ నుండి పీజీదాకా దక్కు! ఇదిగో తక్కు అదిగో సీటు! మహాజనులారా ఓట్లువేయండి, ఏపాట్లు పిరువదండి

ఎర్రగా అరిచేది? Shoot him అరాచకవాదీ, అవకాశవాదీ కిందావాడ్. బాబూ నేడే చూడండి మునది హరోయిన్ పదుధ కుర్రాడితో ప్రేమలీలలు-

భద్ర: ఏమిటండి! పిరికేమన్నా పిచ్చిపట్టిందా! ఏమిటీ గోల!

స్వామి: రాజ్యాంతంత్రం మన అన్నగారిక్కు దాన్నెందుకు కాదనాలి!

బ్రహ్మా: చూడండి బాబూ వైకుంఠపు చూడండి
గంగలో మునగండి! కన్నాలు చూడండి
పరమసోపానాలండి! పంచవర్ష ప్రణాళికలండి
మెడికల్‌లో సీటు పొందండి! ద్క్కట్నంతో సరిపెట్టుకోండి
నక్సలైట్లండి! పార్టీ మ్యానిఫెస్టులండి
కాతాలను కొలవండి! బాడీర పొందండి
రామరాజ్యమండి! అన్నమే కరువండి
లైసెన్సులు పొందండి, దొంగవ్యాపారాలు చేయండి
సైలెన్స్!
ఎవరయ్యా ఈ మహారాజా! అయ్యో! బరువేదయ్యా!
ఏమిటి మీవాళ్లో కలరా! అదృష్టవంతులు
సమస్యలుండవ్! వెళ్లు
నెక్ష్ట్

ఉద్యోగమా! వయస్సులో వున్నావు స్వయం కృషాది తరహాం
క్రింద వ్యాపారం పెట్టుకో పిల్లా, పేదు, బాదర బందీ వుండదు.
నేనే ప్రారంభిస్తాలే!
హలో
ఏమిటయ్యా నీగోల!
మీరెవ్వరున్నారు కనబడుటలేదా? బద్దెగాగు
అప్పటికి కనబడకపోతే! రా!
ఏమిటయ్యా అలా మీరబడుతున్నావ్? ఏమిటి సంగతి?
రైతుకూలినా! అగాగు! వికటనంధి, తప్పు తప్పుకో!
ఇంతెనా ప్రజల సమస్యలు
కహాబాన్! మేం నిద్రపోతాం! లేవకండి!
టా టా!
బోలో స్వతంత్ర భారత్‌కి
ఎవ్వరూ కైకొట్టరేం? అనలీరైద్ జనమంతా మూంది నిద్ర
వున్నారల్లేవుంది జైహింద్-

(వెడలాడు) రాజా-హరేరాం-వెంకటయ్య నవ్వుతుంటాడు)

హరి! కవితా నికి పద్చికి సంబంధం వుందాండి!

రాజా! వృంధా ప్ప

ఉష! హాయిగా ఉద్యోగం చేసుకోక, వ్యవసాయం, గ్రామాభివృద్ధులకు
పూరికెళ్లాడు ఏం సాధిద్దామనో! తిక్క బాగా కుదిరింది

స్వామి వెంకటయ్యా! బయట ఏం జరిగింది?

వెంక రాజా ఈయనా హరిశ్చంద్రుడుగారు పర్యాక కొంత.ంది
జై అన్నారండి— యింకొంత మంది అన్యాయం అన్నారండి
అ తర్వాత కర్రలు తీసుకు తన్నుకున్నారండి అయన్నేమో
జనం ఊరేగించుకుంటూ వెళ్లారండి ఈయన

రాజా! మతిచెడిపోయినలాగయ్యాడు పాపం! స్వామిగారూ మా తండ్రి గారి
పేర 1, విద్యానువర్తికి పదిలక్షలిస్తాను.

* కాశీ। ఆహా। రాజాగారికి జాలిగుంది

చైత నాన్నా। మీరయ్యా అలా అనటానికి కారకులెవ్వరూ।

ఉష। వాడే।

చైత అమ్మా। నేనడుగుతున్నది నాన్నని

ఉష। ఏమిట్రా నీ బెదిరింపు. ఆయన భార్యగా చెబుతున్నా

చైత। Mr. Chief Secretary, ఒక పౌరుడిగా, అడుగుతున్నాను ప్రజల సమస్యలకై ముందుకు వచ్చిన ఖాదిగతి యింతేనా మీ పాలనలో।

స్వామి। నీ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు

రాజా। బాగా అన్నారు

చైత। వుండి మీరు ప్రజల సేవకులు, సమాధానం చెప్పాలి

ఉష। ఆయన చెప్పరు ఏం చేస్తావ్, మీరు లోపలకు పదండి

రాజా। పదవయ్య పోదాం (వాకేరాంతో)

చైత। నాకు సమాధానం కావాలి

ఉష ఏమిటా బెదిరింపు। ఏం చంపుతావా। లటుకుని మెలేస్తావా, అయినా ప్రతి తలమాసిన వెధవ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పను అంతే

చైత। అంతేనా।

రాజా। స్వామిగారూ। మీలా మెత్తగావుంటే కాదంతేను. కాకిపే కుక్కను కర్రతో కొట్టాల్సిందే.

చైత। అనవసరంగా నోరు పారేసుకోకండి

రాజా। ఏంచేస్తావయ్యా ఆయనమొహంయాన్ని వూరుకున్నాం, లేకపోతే-

చైత। లేకపోతే

హరి: ఏకిలుకాకిలు ఏరిచేస్తాం

చైత: ఎందుకు? ఈ అన్యాయం ఏమిటీ అన్నందుకా? అలా అడిగే హక్కుగూడ లేదా?

ఉష: రాజుగారూ। వాడితో మీ కెందుకు వెళ్లండి వదండి

(చైతన్య Pistol తీగాడు)

చైత: ఆగండి। ఇది ప్రజాస్వామ్యం, రిండి, గడ్డా లేచిపోయినా ఈ అన్యాయం ఏమిటి అని అడిగే హక్కుంది, పేదల వాళ్ళ రేమిటి అని మీరు నిర్లక్ష్యం చేస్తే దీన్ని ఉపయోగించాల్సి వస్తుంది,

హరి కల్లి। నేదెప్పాగా। ఇతను నక్సలైట్

రాజా। కాల్చిపారేస్తే, కేసేవుండదు

ఉష। కాల్పరా కాల్పు సువ్వేడో ఉద్ధరించి [illegible] గానీ

రాజా। ఇంతదయం। మా అమ్మాయి విద్వాను గారు

ఉష। వెంకటయ్యా ఆ వెధవను బయట నెట్టి [illegible]

హరి। పోలీసులకు కబురంపుదాం।

చైత శాశ్వత సమాధానం కావాలి। ఒక సామాన్యుడు [illegible] స్యలు పరిష్కరించండి అని వస్తే [illegible] మం ఇదేనా? ఈ అన్యాం ఇలాగే కొనసాగితే

స్వామి। ఈ సాగితే

చైత। రక్తం పారుతుంది

స్వామి। అప్పుడు సమస్యలు ఎదిరొం[illegible]

(అప్పటికే వ్యాసమూర్తి వచ్చి[illegible])

వ్యాస: కావు

స్వామి: ఓ! మీరా!

వ్యాస: రాకూడని సమయంలో వచ్చామగదూ మిస్టర్ చైతన్యా! నువ్వు, సమస్యలకు పరిష్కారం తుపాకీ అని నమ్ముతున్నావా?

చైత: నమ్మాల్సివస్తున్నది

వ్యాస: కారణం!

చైత: వీళ్లంతా!

రాజా హరి: మేమా!

చైత: అవును మీరే!

హరి: కాదు పూర్వజన్మకృతం పాపం.

చైత: అది మత మౌఢ్యం! మీ కల్పనా

రాజా: పేదవాళ్లందర్నీ భాగ్యవంతులు కమ్మను మేం వద్దనలేదే!

చైత: కాలేరు మీరు కానివ్వరు

రాజా: మేం ఏం చేశాం! ఆడలేక మద్దెల ఓటన్నారు

చైత: వ్యాపారం, మీది, డబ్బుమీది అధికారం మీది

రాజా: అది మా తప్పుకాదే! ఏం స్వామిగారూ

చైత: వారు మీ మతానికి, మీ డబ్బుకి కాలిన

వ్యాస: చైతన్యా! ముందా పిస్టల్ దించు

చైత: ఇది వుంటేనేనండి వీళ్లు లొంగేది!

వ్యాస: అలాఅయితే హిట్లరూ బ్రతికుండేవాడే! లేదు చైతన్యా రక్తం-ఏరులై పారాక మిగిలేది సమాధులూ రాబందులే! ఇది సమాధానంగాదు గాంధీ పుట్టిన దేశం, నెహ్రూ కోరిన సమాజం ఇది కాదు

సమత, సమభావం, సహజీవనం, సర్వమానవ సంక్షేమం ఇవే మన ప్రగతికి సోపానాలు। కీకారణ్యంలో అరటి లాభం లేదు. కారుచీకటో వెలుతుర్కానీ ప్రయోజనం లేదు.

రా, నాతోరా। చిరుదీపం వెలిగిద్దాం। కర్షకుడినీ, కార్మికుడినీ కలుపుకుని రామరాజ్య నిర్మాణానికి ముందడుగు వేద్దాం రా।

(చైతన్య చెయ్యిపట్టుకు ముందుకు వస్తాడు వ్యాసమూర్తి. బంగార్రాజు హరేరాం - వెంకటయ్య - ఉష కలిసికట్టుగా వ్యాసమూర్తినీ - చైతన్యనూ పట్టుకోటానికి ప్రయత్నిస్తాడు

స్వామి తుపాకి తీసుకుని వాళ్ళగురికి గురిపెట్టి)

స్వామి వాళ్లను పోనియ్యండి, చూసికిదే చరమాంకం। ఇక ఇలాసాగదు సాగకూడదు

(వ్యాసమూర్తి - చైతన్య మంచు తెరదాటుకుని జనంలోకి వెళతారు తెర పడుతుంటుంది తెరలోంచి తుపాకీ పేలిన చప్పుళ్లు)

— తెర —